### చెన్నైలో మందుబాబులకు శుభవార్త

తమిళనాడులో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఖాళీ మద్యం బాటిళ్ల కొనుగోలు (బై-బ్యాక్) పథకం చెన్నైలో ఈ వారం నుంచి తిరిగి ప్రారంభం కానుంది. గతంలో ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత, నిరసనలు వ్యక్తమవడంతో ఈ పథకాన్ని నగరంలో తాత్కాలికంగా నిలిపివేసిన విషయం తెలిసిందే.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | మంగళవారం | 03-02-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 5 | సంచిక:50 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు

# విచారణ తప్పదు

## నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దంటే ఎలా?

- రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నాం
- రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం
- 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు
- 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి
- నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు
- సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి2, (నిజం చెపుతాం)**
రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్రెడ్డికి సీఎం ప్రదానంచేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు."నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు,రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజలతిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించింది.




### కోర్టు తేల్చకముందే అక్రమమని

# ఎలా అంటారు?

- న్యాయస్థానం తీర్పు ఇవ్వకముందే ఫోన్ ట్యాపింగ్‌ను అక్రమమని చెప్పడం సరికాదన్న హరీశ్
- సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు పక్షపాత దర్యాప్తునకు నిదర్శనమని విమర్శలు
- దర్యాప్తు సంస్థలు విచారణకే పరిమితం కావాలి, తీర్పులు ఇవ్వకూడదని హితవు

**హైదరాబాద్,ఫిబ్రవరి2,(నిజం చెపుతాం)**
ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) చీఫ్ వీసీ సజ్జనార్ తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. న్యాయస్థానం తుది తీర్పు ఇవ్వకముందే ఫోన్ ట్యాపింగ్‌ను "అక్రమం" అని అధికారికంగా ఎలా ప్రకటిస్తారని ఆయన ప్రశ్నించారు. సిట్ చీఫ్ హోదాలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చట్టబద్ధంగా నిలవదని, ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు.ఈ అంశంపై హరీశ్ రావు మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో, ఒక ఆరోపణ నేరమని తేల్చాల్సింది న్యాయస్థానం మాత్రమేనని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం, నిందితుడు నిరపరాధి అనే భావన ప్రాథమిక సూత్రమని, దీనిని విస్మరించరాదని అన్నారు.



### కశ్మీర్‌లో

# భూకంపం

- బుద్గాం కేంద్రంగా ప్రకంపనలు
- రిక్టర్ స్కేలుపై 4.8 తీవ్రత
- శ్రీనగర్ సమీపంలోనే భూకంపం
- ఆస్తి, ప్రాణనష్టంపై ఆరా

**ఇంటర్నెట్ డెస్క్,ఫిబ్రవరి2**
జమ్మూ కశ్మీర్ లోయలో సోమవారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. ఒక్కసారిగా తలుపులు, కిటికీలు ఊగడంతో నిద్రలో ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.8గా నమోదైందని విపత్తు నిర్వహణ శాఖ వెల్లడించింది.ఈ భూకంపం తీవ్రత మధ్యస్థంగానే ఉన్నప్పటికీ, దీని కేంద్రం మధ్య కశ్మీర్‌లోని బుద్గాం జిల్లాలో ఉండటంతో ప్రభావం ఎక్కువగా కనిపించింది.




### పాక్‌కు ఐసీసీ 48 గంటల

# డెడ్‌లైన్

- టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌తో మ్యాచ్ బహిష్కరించిన పాకిస్థాన్
- నిర్ణయం మార్చుకోకపోతే తీవ్ర ఆంక్షలంటూ ఐసీసీ హెచ్చరిక
- పునరాలోచించుకోవడానికి పాక్‌కు 48 గంటల గడువు

**ఇంటర్నెట్ డెస్క్,ఫిబ్రవరి2**
టీ20 వరల్డ్ కప్ 2026 నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ), పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) మధ్య తీవ్ర వివాదం రాజుకుంది. భారత్‌తో ఈ నెల 15న జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్లు పాకిస్థాన్ ప్రకటించడంతో జై షా నేతృత్వంలోని ఐసీసీ తీవ్రంగా స్పందించింది.

### చైనా యుద్ధ ట్యాంకులు భారత్

# సరిహద్దులను దాటాయి

- రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ సభ్యుల నిరసన
- ఆర్మీ మాజీ చీఫ్ పుస్తకంలోని అంశాలను ప్రస్తావించిన రాహుల్ గాంధీ
- ప్రచురణ కాని పుస్తకంలోని అంశాల గురించి మాట్లాడవద్దన్న బీజేపీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2,(నిజం చెపుతాం)**
ఐదేళ్ల క్రితం నాటి డొక్లామ్ సరిహద్దు ఉద్రిక్తతల అంశాన్ని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రస్తావించడంతో గందరగోళం ఏర్పడింది. చైనా యుద్ధ ట్యాంకులు భారత్ సరిహద్దులను దాటాయని రాహుల్ గాంధీ లోక్‌సభలో అన్నారు. ఆయన వ్యాఖ్యలపై బీజేపీ సభ్యులు నిరసన తెలిపారు.చైనా సైన్యం భారత సరిహద్దులోకి చొరబడుతోందని ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాసిన కొన్ని అంశాలను ఒక మ్యాగజైన్ ప్రచురించింది.

# భారత్ 'ఆర్థిక బ్రహ్మాస్త్రం'

- యూరప్‌తో చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం
- పాక్, బంగ్లాదేశ్ ఎగుమతులకు గండి
- టెక్స్‌టైల్ రంగంలో భారత్ ఆధిపత్యం
- ప్రమాదంలో పాక్ రూ. 75 వేల కోట్ల వ్యాపారం?

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2,(నిజం చెపుతాం)**
అంతర్జాతీయ వాణిజ్య రంగంలో భారత్ సంధించిన 'స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' (ఎఫ్‌టీఏ) అనే బ్రహ్మాస్త్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇప్పటివరకు యూరప్ మార్కెట్‌లో ఈ రెండు దేశాలు అనుభవిస్తున్న 'సుంకాలు లేని' ప్రయోజనాలకు భారత్ గండికొట్టింది.గత దశాబ్ద కాలంగా పాకిస్థాన్ (జీఎస్‌పీ ం హోదా ద్వారా), బంగ్లాదేశ్ (ఎల్‌డీసీ దేశంగా) యూరప్‌కు తమ వస్త్రాలను ఎటువంటి పన్నులు లేకుండా ఎగుమతి చేస్తున్నాయి. నీ భారత్ నుంచి ఎగుమతి అయ్యే వస్తువులపై 12 శాతం వరకు సుంకం ఉండేది. ఇప్పుడు తాజా ఒప్పందంతో భారత్‌కు కూడా 'జీరో డ్యూటీ' అవకాశం లభించింది.





### పసిడి ప్రియులకు

# శుభవార్త

- తులం బంగారంపై ఒక్కరోజే రూ.9,050 పతనం
- కిలో వెండిపై ఏకంగా రూ.50,000 తగ్గుదల
- లాభాల స్వీకరణతోనే తగ్గుతున్నాయని అంచనా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2,(నిజం చెపుతాం)**
బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరిన తర్వాత, గత నాలుగైదు రోజులుగా పసిడి, వెండి ధరలు నేలచూస్తున్నాయి. ఈ క్రమంలో ఇవాళ ఒక్కరోజే బంగారం ధర రికార్డు స్థాయిలో పడిపోయింది. ఈ పరిణామం పెట్టుబడిదారులకు షాక్ ఇవ్వగా, కొనుగోలుదారులకు ఊరటనిచ్చింది.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో అబద్ధాలు ఒక్కటొక్కటి

# తేలిపోతున్నాయి



- ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం తమకు లేదన్న కేటీఆర్
- పరిస్థితి చూస్తుంటే మళ్లీ ఉద్యమం రోజులు గుర్తుకు వస్తున్నాయని వ్యాఖ్య
- ఇప్పుడు రేవంత్ రెడ్డికి సమాచారం ఎలా వస్తుందో, నాడు కేసీఆర్‌కు అలాగే వచ్చింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి2, (నిజం చెపుతాం)**
ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం తమకు లేదని, ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమాచారం ఎలా వస్తుందో, నాడు కేసీఆర్ ప్రభుత్వానికి కూడా అలాగే వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ నిన్న రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కదిలారని అన్నారు.ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే మళ్లీ ఉద్యమ రోజులు గుర్తుకువస్తున్నాయని అన్నారు.

### తెలంగాణకు తీరని

# అన్యాయం

- తెలంగాణ వ్యవసాయంపై కేంద్రం తీవ్ర నిర్లక్ష్యం
- ఎన్నిసార్లు కోరినా ఆయిల్ పామ్ పై దిగుమతి సుంకం పెంచలేదు
- పసుపు బోర్డుకు నిధులు కేటాయింపు లేదు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్,ఫిబ్రవరి2,(నిజం చెపుతాం)**
కేంద్ర బడ్జెట్ పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పందించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని తెలిపారు. తెలంగాణ వ్యవసాయంపై కేంద్రం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని పేర్కొన్నారు. ఎన్నిసార్లు కోరినా ఆయిల్ పామ్ పై దిగుమతి సుంకం పెంచలేదని ఆరోపించారు. పసుపు బోర్డుకు నిధులు కేటాయింపు లేదని మండిపడ్డారు. కొబ్బరి బోర్డు ఏర్పాటుపై ఎలాంటి ప్రకటన లేదన్నారు. ఎరువుల ధరలూ పెరిగే అవకాశముందని తెలుస్తోందన్నారు. ఎరువుల ధరలు పెరిగితే రైతులపై మరింత భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.



# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎటపాక మండల సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా గుండాల ఎంపీటీసీ

**గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి.**



భద్రాచలం ఫిబ్రవరి 02(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వైఎస్ఆర్సిపి వివిధ అనుబంధ కమిటీలలో భాగంగా ఎటపాక మండల సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డిని నియమించారు.ఈ మేరకు తాడేపల్లి కేంద్ర కార్యాలయం నుంచి ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న తనపై నమ్మకం ఉంచి ఎటపాక మండల సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ అధిష్టానానికి మరియు, ముఖ్యంగా ఎమ్మెల్యే అనంత బాబు మరియు మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుతం నియోజకవర్గం ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు పార్టీ కార్యక్రమాల పట్ల విధేయతగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా మరింత బలోపేతం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# పెరాలసిస్‌తో బాధపడుతున్న వ్యక్తికి మానవతా చేయూత

**- చేతన మీసేవ నిర్వాహకుడు రంజిత్ నాయక్ ఆర్థిక సహాయం**



భద్రాచలం,ఫిబ్రవరి 02(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణానికి చెందిన రవీందర్ అనే వ్యక్తి పెరాలసిస్‌తో బాధపడుతూ ఉపాధి కోల్పోయి కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో చేతన మీసేవ నిర్వాహకుడు భుక్యా రంజిత్ నాయక్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారుఇద్దరు కుమార్తెలకు తండ్రి అయిన రవీందర్ అనారోగ్య కారణంగా పని చేయలేని పరిస్థితిలో ఉండటంతో కుటుంబ అవసరాలు, వైద్య ఖర్చులు భారం అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న భద్రాచలం పట్టణంలోని చేతన మీసేవ నిర్వాహకుడు భుక్యా రంజిత్ నాయక్‌ను రవీందర్ కుటుంబ సభ్యులు ఆశ్రయించగా, ఆయన వెంటనే స్పందించి చికిత్స కోసం నగదు సహాయం అందించారు.అదనంగా కుటుంబ ఆహార అవసరాల కోసం 50 కిలోల బియ్యం, పిల్లల విద్యకు ఆటంకం కలగకుండా నోట్‌బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా రంజిత్ నాయక్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి వీలైనంత మేర మానవతా కోణంలో సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు చేయూత అందిస్తే వారికి కొత్త ఆశ కలుగుతుందని పేర్కొన్నారు. దాతలు ముందుకు వచ్చి రవీందర్ కు సహాయం చేయగలరని అన్నారు.

# తోకలు ఎందుకు..?తీస్తే పోలే



భద్రాచలం ఫిబ్రవరి 02(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రాజులు పోయారు..రాజరికాలు పోయాయి...నిజాంలు పోయారు.. రజాకార్లు మాయమయ్యారు... పటేల్ పట్వారిలు, అందులో భాగంగానే భాంచన్ దొర నీ

కాల్మొక్త అనే దొరల బ్రతుకులు తెల్లారిపోయాయి. నాయుడు, రెడ్డి, చౌదరి,రావు, మీ పేరు చివర తోకలు ఎందుకు ఈ ఊరి చివర మా పాకలెందుకు అని ప్రశ్నించిన దాసరి నారాయణరావు, పాట ఎంతో కొంత సమాజంలో మార్పు తీసుకువచ్చింది. పేరు చివర్ల కులాల కుంపట్లను తెలియజేసే తోకలను అనేకమంది కట్ చేశారు. యువతరం కట్ చేస్తుంది. మనమందరం సమానం అనే భావన, కులాలు, మతాలు, ప్రాంతాలు, వర్గాలు, వర్ణాలు అనే విషయాన్ని చాలా వరకు మర్చిపోతూ సమాజంలో ముందుకు సాగిపోతున్న తరుణంలో ఈ మధ్యకాలంలో అణచబడ్డ వర్గాలుగా చెప్పుకుంటున్న కొన్ని కులాలు తమ పేర్ల చివర్లలో తోకలు తొలగించుకుంటూ మరల గతంలో వారు పాటించిన విధానాన్నే వీరు మొదలుపెట్టే సంస్కృతిని చేపట్టారు. కుల సంస్కృతి పోవాలి, సమ సమాజం రావాలి, మనుషులందరూ ఒక్కటే అనే భావన కలగాలి అనే ప్రేరణ కలుగుతున్న సమయంలో ( చదువు యొక్క ప్రాముఖ్యత పెరగడం వలన, చదువు నాగరికతను నేర్పడం వలన) నాది ఈ కులం అని చెప్పుకునే తోకలు తలిగించుకోవడం మొదలవడం విచారించదగ్గ విషయం. ఎవరి కులం వాళ్లకి గొప్పదే... ఎవరి మతం వారు అనుసరించదగ్గదే, అద్భుతమైనదే... అన్ని సంస్కృతులను,సంప్రదాయాలను గౌరవించవలసిన బాధ్యత, సెక్యులర్ దేశంలో పాటించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నది. ఉన్నత కులాలలో ఆ భావన కొంత తగ్గితే, అణచబడ్డ వర్గాలుగా కులాలుగా చెప్పుకుంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీలలో పెరుగుతుంది. ఇది భావితరాలకు ఎంత మాత్రం క్షేమం కాదు. ఎందుకంటే దేశ జనాభాలో అణచబడ్డ వర్గాలే అత్యధికం. షెడ్యూల్ కులాలలో మాల, మాదిగ అని చివరి

తలిగించుకుంటూ, షెడ్యూల్డ్ ట్రైబ్ లలో దొర, నాయక్ అని తలిగించుకుంటూ, బీసీలలో కూడా ఇదేవిధంగా తమ పేర్ల చివర్లలో వారి వారి సామాజిక వర్గ పేర్లుతలిగించుకుంటూ పోయే విధానం మొదలైంది.ఇది భవిష్యత్ తరాలకు ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. మనుషుల మధ్య, స్నేహాల మధ్య వైశ్యామ్యాలు సృష్టించే అవకాశం భవిష్యత్తులో లేకపోలేదు. ఈ దేశంలోని ప్రజలందరికి పేరు చివర తోకల మీద ఉన్న శ్రద్ధ సామాజిక బాధ్యత విషయంలో లేకపోవడం బాధాకరం. అందరూ మంచివారే..అందరూ పోరాటయోధులే...అందరూ వారి వారి సామాజిక వర్గాలకు మేలు చేయాలని తపించే వారే...కానీ అందరూ ఎందుకు బాగుపడడం లేదు. నా కులపోడు మంచిగా ఉంటే నాకు చాలు అనుకునే తీరు, ప్రేమ, ఆప్యాయత, పలకరింపు ఆ పేరు చివరలో కనిపించినంత కాలం ఎన్ని పోరాటాలు చేసినా విడిపోయి నటిస్తూ జీవిస్తూనే ఉంటామని నాకు అర్థమైంది. మొన్నటికి మొన్న నేను ఒక సామాజిక ఉద్యమకారున్ని, నా గేయం అనేక గాయాలను మాన్పింది, సమాజంలో మార్పు తీసుకువచ్చిందని చెప్పుకున్న ఒక పెద్దమనిషి (ఎం.ఎల్.సి) నువ్వు నాకులపోడివేనా అయితే స్టేజి మీదకు రా అని పిలిచి హత్తుకొని, ఓ వ్యక్తితో ఆప్యాయంగా మాట్లాడడం నన్ను అత్యంత విస్మయానికి గురిచేసింది. చట్టసభలలో ఉన్న పెద్దమనుషులే తమ కుల పిచ్చితో రగిలిపోతుంటే సాధారణ మనుషులు ఏం చేస్తారు పాపం.... చిన్నప్పటినుండి మనం చదువుకునే స్కూల్, కాలేజీలలో అందరంఒకటే యూనిఫామ్ ధరిస్తాం... ఎందుకంటే మనలో మనకి పేద, గొప్ప అనే తారతమ్యం కనపడకూడదని... అదే స్కూల్ నుంచి ఈ తోకలను కట్ చేసే విధంగా ప్రభుత్వం కఠినమైన చట్టం తీసుకురావాలి.. (నా పిచ్చి కాకపోతే ప్రతి ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు కూడా తోకలు ఉన్నాయి కదా) కొత్త ఆధార్ కార్డు లో తండ్రి పేరు తీసినట్లుగా..చివరి తోకలు కూడా తీసేస్తే...ఈ దేశం అద్భుతం అవుతుంది...

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

నాగారం,ఫిబ్రవరి 02.నిజం చెపుతాం...నాగారం మండలం కేంద్రానికి చెందిన వంగూరి మల్లయ్య మరియు మంగదుడ్ల అవిలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి నివాసాలకు వెళ్లివారి చిత్రపటాలకు పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అదే విదంగా నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన బొబ్బిలి వెంకటమ్మ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుఎల్కa సైదులు బిఆర్ఎస్ మండల నాయకులు కూరం వెంకన్న చిప్పలపల్లి సోమయ్య గంట నర్సయ్య నాయకులు కన్నెబోయిన అంజయ్య కన్నెబోయిన బాలమ్మ ఎల్క కృష్ణ ఆకారపు మధు బొబ్బిలి లింగామల్లు మంగదుడ్ల సాయి బుర్రి సురేష్ రెడ్డి శ్రీకాంత్ పండు తదితరులు వున్నారు.



# ముస్తాబవుతున్న.. తేగడవీరభద్ర స్వామి ఆలయం...





చర్ల ఫిబ్రవరి 2 (నిజం చెపుతా) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని తేగడలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం ముస్తాబుఅవుతోంది ఈనెల 15 16 తేదీల్లో జరగనున్న మహాశివరాత్రి వేడుకల కోసం ఆలయాన్ని రంగురంగులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఎల్లమందల వంచీయులు. దాతల సహకారంతో ఇక్కడ మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఇక్కడి స్వామి వారి ఎంతో మహిమ గల స్వామిగా భక్తులు చత్తీష్ గడ్. నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి వేలాది భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు తరలివస్తారని ఆలయ అర్చకులు ఎల్లమందల భానుప్రకాష్ తెలిపారు. గోటితో వెలిసిన బియ్యన్ని స్వామివారికి తలంబ్రాలకు సిద్ధం చేసే పనుల్లో మహిళలు నిమగ్నమయ్యారు

# ఒకవైపు ప్రభుత్వ కమిషన్...మరోవైపు విలేకరి !

**- నాగారం మండలంలో నిబంధనలకు తూట్లు**

**- అధికారాన్ని అడ్డం పెట్టుకుని వార్తల ఆట ?**

**- అయోమయంలో ప్రజలు... మౌనంగా అధికారులు**

**- జిల్లా అధికారులు మండలపై దృష్టి పెట్టాలంటున్న ప్రజలు, యువజన సంఘాలు, మేధావుల, డిమాండ్**




నాగారం, ఫిబ్రవరి 02.నిజం చెపుతాం...నాగారం మండలంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ప్రజాస్వామ్య విలువలకే సవాల్‌గా మారుతున్నాయి.ప్రభుత్వానికి చెందిన కమిషన్ పదవిలో కొనసాగుతున్న వ్యక్తే, అదే సమయంలో విలేకరిగా చలామణి అవుతుండడం మండలవ్యాప్తంగా వార్తగా మారాడు.ప్రభుత్వ కమిషన్ అంటే ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత.విలేకరి అంటే అధికారాన్ని ప్రశ్నించాల్సిన స్వేచ్ఛ.ఈ రెండింటినీ ఒకే వ్యక్తి ఒకేసారి నిర్వర్తించడం నైతికతకూ,నిబంధనలకూ పూర్తిగా విరుద్ధమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**- అధికారమూ కలం ఒకే చేతిలోనా ?**

ఒకవైపు ప్రభుత్వ వర్గాలతో నేరుగా సంబంధాలు మరోవైపు అదే వ్యవస్థపై వార్తలు, కథనాలు ఇది జర్నలిజమా ? లేక అధికారాన్ని అడ్డం పెట్టుకుని వార్తల పేరుతో ఒత్తిడి రాజకీయమా ? అనే ప్రశ్నలు మండల ప్రజల్లో గట్టిగా వినిపిస్తున్నాయి.ప్రభుత్వ పదవిలో ఉండి విలేకరిగా వ్యవహరించడం వల్ల ప్రయోజనాల ఘర్షణ స్పష్టంగా కనిపిస్తున్నా, సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా మౌనం వహిస్తున్నారు.

**- నిజమైన జర్నలిస్టులకు అవమానం**

ఏళ్ల తరబడి కష్టపడి, నిజాయితీగా వార్తలు రాస్తున్న విలేకరులకు ఈ వ్యవహారం చెంపపెట్టు లాంటిదని పలువురు కొంతమంది జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారం ఉంటే చాలు, విలేకరిలా చలామణి కావచ్చన్న సందేశం సమాజానికి వెళ్తోంది అంటూ మండిపడుతున్నారు.

**- ప్రజల్లో పెరుగుతున్న అనుమానం**

కొంతమంది ప్రజలు ఈ వ్యవహారాన్ని స్పష్టమైన అధికార దుర్వినియోగంగా అభివర్ణిస్తున్నారు.వెంటనే చర్యలు తీసుకోవాలి.ఈ ద్వంద్వ పాత్రలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి,ప్రభుత్వ కమిషన్ పదవిలో ఉంటే విలేకరి పాత్రకు స్వస్తి పలకాల్సిందేనని,లేదా జర్నలిజం చేయాలంటే ప్రభుత్వ బాధ్యతలను వదులుకోవాల్సిందేననిస్పష్టమైన నిర్ణయం తీసుకోవాలన్న డిమాండ్ బలపడుతోంది.ఇప్పటికైనా అధికారులు మౌనం వీడకపోతే,ఈ వ్యవహారం మరింత పెద్ద వివాదంగా మారి,ప్రజాస్వామ్య వ్యవస్థలపై నమ్మకాన్ని దెబ్బతీయడం ఖాయమని మండల ప్రజలు చూచిస్తున్నారు.

**సివిల్ సప్లై డిటి వివరణ**

ఫోన్ లైన్ ద్వారా సివిల్ సప్లై డిటీ వివరణ కోరగా మా దృష్టికి ఇంకా రాలేదు విచారణ చేసి అతనిపై సంబంధిత అధికారులకు తెలియజేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు

# 1 కోటి 7.50 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



గుడిహత్నూర్, ఫిబ్రవరి 2 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)జేసీబీ నడిపి పనులు ప్రారంభించి విడతల వారిగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తా గుడిహత్నూర్ మండలంలోని మచ్చపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 1 కోటి 7.5 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా1. మచ్చపూర్ రోడ్ డ్యామ్ నిర్మాణానికి రూ. 30 లక్షలు

2. గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు.

3. కొద్దిగుడా పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 10 లక్షలు.

4. డి ఎన్ టి పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 20 లక్షలు

5. దంపూర్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 10 లక్షలు.

6. దంపూర్ ఘాట్ కటింగ్ మరియు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 7.50 లక్షలు

7. వివో భవన నిర్మాణానికి రూ. 10 లక్షలతో నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. విడతల వారిగా గ్రామాలను అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామస్తులు కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతాప్ రాథోడ్ ఉప సర్పంచ్ బాలేరావ్ తో పాటు మండల నాయకులు, కార్యకర్తలు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి కై ఆర్థిక సాయం అందజేత



ఇచ్చోడ ఫిబ్రవరి,02(నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా కుకటి రాజన్న ఉపాధ్యాయుడి ఉదారతసాత్నల, మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల మాంగుర్ల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు కుకటి రాజన్న బడి అభివృద్ధి కోసం 10 వేల రూపాయలు ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ కు అందజేసి తన ఉదారత స్వభావాన్ని చాటినారు.ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ మాట్లాడుతు పాఠశాల ఉపాధ్యాయుడు కూకటి రాజన్న మాంగుర్ల పాఠశాల అభివృద్ధికి, గోడలపై బొమ్మలు, అక్షరాలు, జాతీయ నాయకుల చిత్రాలు పెయింటింగ్స్ కోసం 10 వేల రూపాయలను అందజేశారు అని అన్నారు. గత సంవత్సరం కూడా గణతంత్ర దినోత్సవ రోజున పది వేల రూపాయలను ఇచ్చారు అని అన్నారు. మాంగుర్ల గ్రామ యువకులు ఇచ్చిన 21 వేలు, రాజన్న ఉపాధ్యాయుడి అందజేసిన పది వేలతో కలిపి స్టేజ్ నిర్మించటం జరిగింది అని తెలియజేశారు. ప్రతి సంవత్సరం పాఠశాల అభివృద్ధికై, విద్యార్థుల సౌకర్యర్థం ఆర్థికంగా చెదోడు వాదోడు ఉండటం తన సేవ నిరతికి అభినందనలు అని అన్నారు. స్వచ్చందంగా ఉపాధ్యాయుడు రాజన్న అభివృద్ధికి తోడు పడటం గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఆయన సేవలు కొనియాడారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అడ లక్మణ్ , ఉప సర్పంచ్ మునాఫ్ , గ్రామ పెద్దలు ,ఉపాధ్యాయులు సతీష్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు అన్ని సౌకర్యాలు
# కల్పించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం





**- కాంగ్రెస్ పార్టీ బోథ్**

**ఇంచార్జ్ నియోజకవర్గ ఆడే గజేందర్**

ఇచ్చోడ ఫిబ్రవరి 02, నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని దన్నూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ ఎల్మా రోహిణి వినయ్ రెడ్డి తో కలిసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ తెలిపారు. ప్రతి పాఠశాలలో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్య రంగాన్ని నిర్లక్ష్యం చేసి పాఠశాలలను గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు..ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొడ్డు గంగా రెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్,కుచ్లాపూర్ సర్పంచ్ మైలీ నారాయణ,దన్నూర్ ఉప సర్పంచ్ కారం సుజాత, కుచ్లాపూర్ ఉప సర్పంచ్ సుద్దాల అరుణ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఉమేష్, దన్నూర్ మాజీ సర్పంచ్ ఆడెల్లు,బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇంద్ర రెడ్డి,అబ్రార్, ఆత్మ డైరెక్టర్ రహిమొద్దీన్,గడ్డల నారాయణ, మాజీ సర్పంచ్ నరసింహ దాస్, జిల్లా అధికార ప్రతినిధి చంటి,నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,ఎద్మేల రమణ రెడ్డి,సామల సంతోష్, ఆత్రం సుశీల,ఇట్టేడి రాజు రెడ్డి,మొహమ్మద్,యండి సద్దాం,శేమేందర్ రెడ్డి,దినేష్ రెడ్డి,శంషోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

ఇచ్చోడ ఫిబ్రవరి 02 (నిజం చెబుతాం) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని ఆరె మరాఠీ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను నేరడిగొండ మండలిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సాలతో సత్కరించి, ఇచ్చోడ మండలంలోని పలు సామాజిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సాయికిరణ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యక్షంగా అభినందించి ఘనంగా సన్మానించారు. కుల సంఘాల బలోపితానికి, సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే మాట్లాడుతూ హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో సంఘం ఉప సర్పంచ్ సుభాష్, లక్ష్మణ్, గంగాధర్ కుల పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం





**- ఆర్మూర్-ఆదిలాబాద్ రైల్వే లైన్ పై ఎంపీ గేడం నగేష్ కి చిత్తశుద్ధి లేదు**

**- నలుగురు ఎమ్మెల్యేలను ఆదిలాబాద్ ఇచ్చిన ఒక యూనివర్సిటీ ఇవ్వలేకపోయారు**

**- సీసీఐ పునరుద్ధరణ, హైదరాబాద్ నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్ ఉసేత్తని కేంద్ర బడ్జెట్**

**- మాటల్లో తప్ప చేతల్లో కానరాని ఆదిలాబాద్ విమానాశ్రయం**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**

ఇచ్చోడ ఫిబ్రవరి 02,(నిజం చెపుతాం) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఆదిలాబాద్ జిల్లాకు న్యాయంగా రావలసిన విమానాశ్రయం, యూనివర్సిటీ, ఆర్మూర్ ఆదిలాబాద్ రైల్వే లైన్, హైదరాబాద్ నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్ నిధులు, వెనుకబడిన జిల్లాలకు ఇచ్చే నిధులు, సీసీఐ పునరుద్ధరణ సంబంధించి ఏ అంశాలు చర్చకు రాకపోవడం బాధాకరమని, ఈ విషయంలో ఆదిలాబాద్ జిల్లా ఎంపీ ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి విమర్శించారు.ఈ సందర్భంగా బోథ్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గొర్రె తోక బెత్తెడు అన్న చందంగా స్థానిక ఎంపీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు మాటలు తప్ప చేతల్లో అభివృద్ధిని చూపెట్టలేరని దానికి నిదర్శనమే ఈ కేంద్ర బడ్జెట్ అని పేర్కొన్నారు.అదిలాబాద్ జిల్లాకే కాకుండా తెలంగాణకు కూడా తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకోలేదని, కేవలం ఓట్ల రాజకీయాల కోసమే దక్షిణ భారతదేశాన్ని వాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు.గ్రామీణ భారతానికి ఊతమిచ్చే వ్యవసాయ రంగానికి, ఉపాధికి నిధులు తగ్గించారని, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు లేవని, పర్వతప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం ప్రత్యేక రోడ్ల ప్యాకేజీ ఇవ్వవలసి ఉన్న ఇవ్వలేదని, వ్యవసాయానికి సంబంధించిన ఎరువుల ముడి సరుకుల రేట్లు పెంచుతూ తీసుకున్న నిర్ణయం రైతాంగాన్ని కుంగదిస్తుందని, పేదవారి ఆత్మగౌరవానికి సంబంధించిన ఇంటి నిర్మాణంలో కూడా నిధులు పెంచకుండా కేవలం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి 72వేల రూపాయలు మాత్రమే ఇవ్వడం బిజెపి సంకుచిత బుద్ధికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.కిసాన్ సమ్మాన్ నిధులు ఆరువేల రూపాయలు నుంచి పదివేల రూపాయలు పెంచుతామని ఉకదంపుడు ఉపాన్యాసాలు ఇచ్చి బడ్జెట్లో పెంచకపోవడం హాస్యాస్పదం అన్నారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ఎంపీలు ఎమ్మెల్యేలు ఈ విషయంపై మాట్లాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, మాజీ ఎంపిటిసి చట్ల ఉమేష్, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్, ఆత్మా డైరెక్టర్ రహీముద్దీన్, ధన్నుర్ ఉప సర్పంచ్ కారం రవి, చమేందర్ రెడ్డి, మహమ్మద్, ఆత్రం సుశీల, ఆత్మా డైరెక్టర్ గడ్డల నారాయణ, అనిల్ అప్ప, మెరుగు నరసింహ దాసు మాజీ సర్పంచ్, ఇట్టేడి రాజు రెడ్డి, యూసుఫ్, గంగాధర్,యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – తప్పిపోయిన బాలుడిని క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు మియాపూర్ పోలీసులు. మియాపూర్ ఇన్ స్పెక్టర్ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ న్యూ కాలనీకి చెందిన రాజేష్ కొడుకు సిద్ధార్థ్ (5) ఈరోజు ఉదయం ఇంటి బయట ఆడుకుంటూ ఒక కిలోమీటర్ దూరం వెళ్లి తప్పిపోయాడు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మియాపూర్ పోలీసులు బాలుడిని గుర్తించి రెండు గంటల పాటు శ్రమించి తిరిగి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో బాలుడి ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు చేద్దామనుకున్న నేపథ్యంలో పోలీసులే ముందస్తుగా తమ బాబును గుర్తించి వారికి క్షేమంగా అప్పగించడం పై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.




# సంస్కృతీ జ్ఞాన పరీక్ష

ఇచ్చోడ ఫిబ్రవరి 02,ఆ(నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రము లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం 3,4,5 తరగతుల విద్యార్థులకు భారతీయ సాంస్కృతిక,భౌగోళిక స్వరూపం,భారత దేశ చరిత్ర,మహా పురుషుల,వీర వనితలు,జనరల్ నాలెడ్జ్ అవేర్నెస్ కి సంభదించిన సంస్కృతీ జ్ఞాన పరీక్ష నిర్వహించారు. ప్రశ్న పత్రాల సీలు ను పాఠశాల కార్యదర్శి సామంపెళ్ళి సుదర్శన్ తీసి ప్రశ్న పత్రాలు విద్యార్థులకు అందజేశారు.ప్రధాన ఆచార్యులు మరాఠీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ సరస్వతీ విద్యాపీఠం ద్వారా ప్రతీ సంవత్సరం శిశు మందిర్ పాఠశాలలతో పాటు ఇతర అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో ఈ సంస్కృతీ జ్ఞాన పరీక్ష నిర్వహించ బడుతుందని, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నారు.3 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థులు ఈ పరీక్ష రాయవచ్చు తెలిపారు.ఈ పరీక్ష ద్వారా విద్యార్థులలో అఖండ భారత దేశ ప్రాచీన చరిత్ర జనరల్ నాలెడ్జ్ అదేవిధంగా ఇతర పోటీ పరీక్షల కు ఉపయోగపడే సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. ఆచార్యులు ఉషారాణి, సుజాత,శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# కామన్‌పల్లి ఎస్సీ,ఎస్టీ కాలనీల రోడ్డు దుస్థితి: తక్షణమే బాగు చేయాలని ఎమ్మార్వోకు విన్నపం

జన్నారం,ఫిబ్రవరి 02,(నిజం చెపుతాం న్యూస్)మండలంలోని కామన్‌పల్లి గ్రామ ఎస్సీ (మాదిగ),ఎస్టీ (నాయకపు) కాలనీలకు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారిందని,తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ సోమవారం జన్నారం ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తేజావత్ భరత్ నాయక్,కాలనీవాసులు పెంబి గంగన్న,దుమాల్ల లచ్చన్న ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం..గత కొంతకాలంగా ఈ రహదారి పూర్తిగా గుంతలమయమై ప్రయాణానికి వీలులేకుండా తయారైందని తెలిపారు.డ్రైనేజి వ్యవస్థ సరిగా లేదన్నారు.పిల్లలకు చదువుకోడానికి అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.రోడ్డుపై ఉన్న పెద్ద పెద్ద గుంతల వల్ల ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు.రోడ్డు సరిగా లేకపోవడంతో అత్యవసర సమయాల్లో అంబులెన్స్ వంటి వాహనాలు కాలనీలోకి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.పాఠశాలలకు వెళ్లే



విద్యార్థులు,వృద్ధులు ఈ దారిలో నడవడానికి నరకయాతన పడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.”దశాబ్దాలుగా ఈ కాలనీలకు వెళ్లే రోడ్డు విషయంలో నిర్లక్ష్యం కొనసాగుతోంది.వర్షాకాలం వస్తే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని.ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.వినతిపత్రం స్వీకరించిన ఎమ్మార్వో మాట్లాడుతూ..సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి,రోడ్డు మరమ్మతులకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ నివాసితులు,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# కేసీఆర్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ.

**సిట్ విచారణ అనంతరం కేసీఆర్ ను కలిసిన చిర్రా**

**శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయ పరిణామాలు వెల్లడించిన చిర్రా రవీందర్ యాదవ్**

**స్వయంగా కేసీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ గురించి వివరించిన కేటీఆర్**

**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కార్యక్రమాలను తెలిపిన కేటీఆర్**

**పార్టీ కార్యక్రమాలు బాగున్నాయని చిర్రా రవీందర్ యాదవ్ ను ప్రశంసించిన అధినేత కేసీఆర్**

**తనతో పాటు సోఫాలో కూర్చోబెట్టుకొని అడిగి తెలుసుకున్న కేసీఆర్**

**పార్టీ బలోపేతంకు మరింత ప్రయత్నించాలని సూచించిన గులాబీ బాస్**

**భవిష్యత్ లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ**

**చిర్రా రవీందర్ యాదవ్ కార్యక్రమాలపై కేసీఆర్ హర్షం**

**చేయితట్టి చిర్రా రవీందర్ యాదవ్ కు భరోసాను ఇచ్చిన కెసిఆర్**



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లిలో భారాసను వచ్చే గ్రేటర్ ఎన్నికల్లో గెలిపించాలని చిర్రా రవీందర్ యాదవ్ కు తెలిసిన కేసీఆర్, భారాస అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ సమావేశం అయ్యారు. సరదగా కేసీఆర్ తో ముచ్చటించారు. సిట్ విచారణ అనంతరం నందీనగర్ నివాసంలో కేసీఆర్ ను చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయ పరిణామాలను చిర్రా రవీందర్ యాదవ్ వివరించారు. ముందుగా చిర్రా రవీందర్ యాదవ్ గురించి స్వయంగా కేసీఆర్ కి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చిర్రా రవీందర్ యాదవ్ చేస్తున్న పార్టీ కార్యక్రమాలను కేటీఆర్ అధినేత కేసీఆర్ కి తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు బాగున్నాయని చిర్రా రవీందర్ యాదవ్ ను అధినేత కేసీఆర్ ప్రశంసించారు. తనతో పాటు సోఫాలో కూర్చోబెట్టుకొని చిర్రా రవీందర్ యాదవ్ ను రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యక్రమాలు, శేరిలింగంపల్లిలోని పరిస్థితులను కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు. పార్టీ బలోపేతంకు మరింత ప్రయత్నించాలని గులాబీ బాస్ కేసీఆర్, యువనాయకులు చిర్రా రవీందర్ యాదవ్ కు సూచించారు. భవిష్యత్ లో సముచిత స్థానం కల్పిస్తామని కేసీఆర్, శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ కు హామీ ఇచ్చారు. చిర్రా రవీందర్ యాదవ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లిలో భారాసను వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని చిర్రా రవీందర్ యాదవ్ కు కేసీఆర్ తెలిపారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే ప్రతి ఎన్నికల్లో శేరిలింగంపల్లిలో గులాబీ జెండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని డివిజన్ లను కైవసం చేసుకుంటామని వెల్లడించారు. ప్రతి డివిజన్ లో కేసీఆర్ చూపించిన పోరాట స్ఫూర్తితో ప్రజల మనస్సులను గెలుచుకుంటామన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో శేరిలింగంపల్లిని గులాబీ మయం చేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. పదేళ్ల పాలనలో హైదరాబాద్ ను అభివృద్ధి చేసింది కేటీఆర్ అని, భవిష్యత్ లోనూ చేసేది భారాసనేనని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. కారుతోనే గ్రేటర్ లో అభివృద్ధి పరుగులు పెడుతుందని వెల్లడించారు.

# కోహ్లీ ప్రపంచ రికార్డు బ్రేక్.. టీ20ల్లో బాబర్ ఆజం సరికొత్త చరిత్ర

పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజం అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌లో సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇప్పటివరకు టీమిండియా పరుగుల యంత్రం విరాట్ కోహ్లీ పేరిట ఉన్న అత్యధిక హాఫ్ సెంచరీల రికార్డును అధిగమించాడు. ఈ ఫార్మాట్‌లో 39 అర్ధశతకాలు నమోదు చేసిన తొలి ఆటగాడిగా బాబర్ చరిత్రకెక్కాడు.నిన్న ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో బాబర్ ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో కేవలం 36 బంతుల్లోనే అజేయంగా 50 పరుగులు చేసిన అతను, తన 39వ ఫిఫ్టీని పూర్తి చేసుకున్నాడు.దీంతో 38 హాఫ్ సెంచరీలతో ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉన్న విరాట్ కోహ్లీని రెండో స్థానానికి నెట్టాడు. అయితే, కోహ్లీ కేవలం 125 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించగా, బాబర్‌కు 139 ఇన్నింగ్స్‌లు అవసరమయ్యాయి.

# తెలంగాణ బిసివై పీఏసీ సభ్యుడిగా మేకల కార్తీక్ యాదవ్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మేడ్చల్ భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) తెలంగాణ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ (పీఏసీ) సభ్యుడిగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన యువ నాయకులు మేకల కార్తీక్ యాదవ్‌ను నియమించారు. యువతలో ఆయనకున్న ఆదరణ, పార్టీ కార్యక్రమాలలో చురుకైన పాత్రను గుర్తించిన బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ ఈ బాధ్యతను అప్పగించారు. ఈ నియామకం పట్ల కార్తీక్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. పీఏసీ సభ్యుడిగా తనకు బాధ్యతలు అప్పగించిన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్రయాదవ్ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అధినేత ఆశయాలకు అనుగుణంగా, తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడానికి, యువత సమస్యలపై పోరాడటానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, వారి మద్దతును కూడగడతానని ఆయన స్పష్టం చేశారు.

# ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీలో టికెట్ల పంచాయితీ..




గుడిహత్నూర్, ఫిబ్రవరి 2 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో టికెట్ల పంచాయతీ నెలకొంది. ఇటీవల బి అర్ ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ లో చేరిన పలువురు తాజా మాజీ కౌన్సిలర్లకు నిరాశే మిగిలినట్లు సమాచారం. వీరిలో కొంతమంది అభ్యర్థులకు బి ఫామ్ వస్తుందా రాదా అన్న సందిగ్ధత నెలకొంది. టికెట్ విషయంలో తమకు అన్యాయం జరిగిందని, ఇండిపెండెంట్ గా బరిలో ఉ ంటున్నామని వాట్సాప్ స్టేటస్ లో నేతలు ఆవేదన వెళ్లగక్కడం చర్చనీయాంశంగా మారింది.ం

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన అనిరుధ్ రెడ్డి



బాలానగర్ ఫిబ్రవరి 2, (నిజం చెపుతాం)బాలానగర్ మండలం నుంచి పెద్దాయపల్లి చౌరస్తా సమీపంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సోమవారం బంజార ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ పోటీలను ప్రారంభించారు. మీరా మాట్లాడుతూ.. ఆటలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ ఫేం చమ్మక్ చంద్ర, బంజారా నటుడు నరేష్, రాము రాథోడ్, నిర్వాహకులు రాము నాయక్, అరుణ్ నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన,పిల్లల భద్రతే ఆపరేషన్ స్మైల్ లక్ష్యం..పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ

**- అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో.. ఆపరేషన్ స్మైల్-శXX విజయవంతం**

**- కమీషనరేట్ పరిధిలో 166 మంది బాలలు విముక్తి,20 కేసులు నమోదు**



రామగుండం ఫిబ్రవరి 2, (నిజం న్యూస్)బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి సంవత్సరం రెండు సార్లు ఆపరేషన్ స్మైల్ మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన, వదిలివేయబడిన, అలాగే కిరాణా దుకాణాలు,మెకానిక్ షాపులు,హోటళ్ళు, వివిధ కంపెనీలు మరియు రోడ్లపై భిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించి,వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం లేదా అవసరమైతే చిల్డ్రన్ హోమ్‌లకు పంపించడం జరుగుతుంది. దీనిలో భాగంగా.. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఆపరేషన్ స్మైల్-శXX కార్యక్రమాన్ని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది,అలాగే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ తదితర ప్రభుత్వ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించామని రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపీఎస్.,ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండము కమీషనరేట్ పరిధిలో.. ప్రతి డివిజన్‌కు ఒక ఎస్.ఐ మరియు నలుగురు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్--శXX కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగా,మొత్తం (166) మంది బాల బాలికలను గుర్తించినట్లు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో బాలురు-30, బాలికలు -18,మొత్తం -48 మందిని గుర్తించి,05 కేసులు నమోదు చేసి 05 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. మంచిర్యాల జిల్లా పరిధిలో బాలురు-93,బాలికలు -25, మొత్తం -118 మందిని గుర్తించి,15 కేసులు నమోదు చేసి 15 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా..సీపీ మాట్లాడుతూ,బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను పరిరక్షించేందుకు ఆపరేషన్ స్మైల్ మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు గానీ,బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు గానీ,లేదా తప్పిపోయిన, వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. బాల కార్మికులను నియమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతం చేయడంలో పోలీస్ శాఖతో కలిసి కృషి చేసిన వివిధ శాఖల అధికారులు,సిబ్బందిని సీపీ అభినందించారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీ కులాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి... బీసీ సమాజ్ అధ్యక్షుడు



జడ్చర్ల ఫిబ్రవరి 2 (నిజం చెపుతాం)త్వరలో జరగబోవు కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని బీసీ కులాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలనీ బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి..రహదారులు మరియు భవనముల శాఖ ప్రాంగణంలో బీసీ జేఏసీ రైట్స్ స్టేట్ కన్వీనర్ సారంగి లక్ష్మీకాంత్ విలేకరులతో మాట్లాడుతూ అన్ని బీసీ కుల సంఘాలు, సంఘాల పోరాటాల ఫలితంగానే మహబూబ్నగర్ మేయర్ గా బీసీలకు అవకాశం దక్కిందని అదే తరహాలో అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం కార్పొరేషన్ ఎన్నికల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించి అలాగే తొలి ఉప మేయర్ గా కూడా దళితులకు కేటాయించాలని అన్నారు..బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్త పర్యటన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ లోఎందుకు బీసీలకు కార్పొరేషన్ ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత కల్పించలేదని అందుకు తగిన గుణపాఠం ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో చూపెడతామని అన్ని జనరల్ స్థానాలలో పార్టీలకతీతంగా బీసీ నాయకులను గెలిపించుకొని తీరుతామన్నారు. కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో కుమ్మరి కులానికి ఎలాంటి ప్రాతినిధ్యం దక్కలేదని కార్పొరేషన్ పదవుల్లో అయినా తమ కులానికి ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిఇఓ విజయ్ కుమార్, నాయి బ్రాహ్మణ సేవా సమితి పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, మేదరి సంఘం కార్యదర్శి ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకుడు సింగిరెడ్డి పరమేశ్వర్, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# స్వగ్రామం రంగారెడ్డి గూడలో లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రత్యేక పూజలు



జడ్చర్ల ఫిబ్రవరి 2 (నిజం చెపుతాం)అనిరుద్ యువసేన వాలీబాల్ టర్నమెంట్‌కుఎమ్మెల్యేశ్రీకారంలబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజయువతకు క్రీడల ద్వారా ప్రోత్సాహం ఎమ్మెల్యే సందేశం మండలంలోని ఎమ్మెల్యే స్వగ్రామమైన రంగారెడ్డి గూడ గ్రామంలో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు అనిరుద్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. యువత క్రీడల్లో రాణించి మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలోని లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గారు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ప్రభుత్వం పేదల గృహ కలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.

# గతంలో పనిచేసిన కుల పెద్దమనుషులకు ఘన సన్మానం...





**- మా అనుభవాలు మీకు ఎప్పటికీ సపోర్టుగా ఉంటాయి.**



మహబూబాబాద్ జిల్లా,కురవి,(నిజం చెపుతాం),జనవరి, 02 :కురవి మండలంలోని పాత ఎస్సీ కాలనీలో గతంలో మాల కులం పెద్దమనుషులకు దబ్బెటి సీతయ్య,కామెండ్ల ఆనందం,అక్కిపెల్లి యాకయ్య,కామెండ్ల వీరన్న,పనిచేసిన వారికి ఆదివారం రోజున శాలువాలతో గౌరవంగా కాలనీవాసులు ఘన సన్మానం చేయడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా కుల పెద్ద మనుషులుగా సేవలందించిన కుల పెద్ద మనుషులకు వీడ్కోలు చెబుతూ వారు చేసిన సేవలు శిరస్థాయిగా ఉండాలని మాల కులస్తులు అందరూ 45 కుటుంబాలు కలిసి వారిని ఘన సన్మానం చేసి వారికి వీడ్కోలు పలికినారు. ఈ సందర్భంగా పాత పెద్దమనుషులు మాట్లాడుతూ... మాల కులస్తులు అందరు కలిసి శాలువతో సన్మానం చేసి మాకు వీడ్కోలు చెప్పడం జరిగిందన్నారు. కులంలోని నలుగురైదురు పెద్దమనుషులు ఉ ండకుండా కుల పెద్దమనుషులుగా ఒక్కరే ఉండాలని నినాదంతో అందర్నీ కలిసి ఒకే తాటిపై వచ్చి నూతన పెద్దమనుషులను కామెండ్ల వెంకటేశ్వర్లు,మండల రామచంద్రు,దుంద్ర ఉప్పలయ్య ను 9 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. శాలువతో సన్మానం చేసి మాకు వీడ్కోలు చెప్పిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మేము ఎప్పటికీ అందరితో మమేకమై ఉంటాం అలాగే నూతన పెద్దమనుషులకు మాల కులస్తులకు సపోర్టుగా ఉంటామని పేర్కొన్నారు. ఇంత చక్కటి అవకాశం మాల కులస్తులు నూతన పెద్దమనుషులు ఎన్నుకోవడం వారికోసం పనిచేస్తారని భావనతోనే మీకు అవకాశం ఇచ్చారు. దీనిని దుర్వినియోగం చేయకుండా మాల కులస్తుల కోసం పనిచేయాలని చెప్తున్నా నూతన పెద్దమనుషులకు చెబుతున్న పెద్దమనిషిగా తీర్పు ఇచ్చేటప్పుడు ఎవరు అన్యాయం కాకుండా అందరికీ న్యాయం చేసే విధంగా తోడ్పడాలని కోరుకుంటున్నామని అన్నారు. పెద్ద మనిషిగా ఉ న్నాం మేము ఏం చేసినా నడుస్తది అనుకోకుండా కులానికి న్యాయం చేసే విధంగా పోరాడాలి మా అనుభవాలు కూడా మీకు సపోర్టుగా ఉంటాయని నూతన పెద్దమనుషులను ఆశీర్వదిస్తున్నాం తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాల కుల గౌరవ అధ్యక్షులు,పిఈడి రిటైర్మెంట్ ఉపాధ్యాయులు వద్దేటి వెంకటయ్య,పెరుమాళ్ళ వేదనాయకం,గండమాల వీరన్న,బూర్గుల కృష్ణ,గాజుల వీరన్న,కందుల అనిల్, కామెండ్ల వీరన్న,గండమల రోశయ్య,కామెండ్ల ప్రశాంత్,కందుల కృష్ణ,కామెండ్ల ప్రవీణ్,కామెండ్ల రాజు,కందుల శ్రీను,గుదిమల్ల వెంకటేశం,మండల బిక్షపతి, బూర్గుల లచ్చయ్య,పాక కృష్ణ,కందుల పూలమ్మ,గుదిమల్ల నాగమ్మ,పాక మరియా,కందుల అనసూయ, పెరమళ్ళీ పద్మ,గండమాల సుభద్ర,కందుల ఉపేంద్ర,గోరెంట్ల వైష్ణవి,కామిండ్ల ఉమా, బూర్గుల నిర్మల కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డు లకు టార్చిలైట్లు,ఫైబర్ లాఠీలు అందజేసిన అర్జీ వన్ జి.ఎం.లలిత్ కుమార్




**ఏఐటియుసి కృషి వల్ల సెక్యూరిటీ సిబ్బంది కి సౌకర్యాలు కల్పించిన యాజమాన్యం కు కృతజ్ఞతలు..**

**గుర్తింపు సంఘం ఏఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి రెడ్డి వెంకట్ స్వామి**

రామగుండం ఫిబ్రవరి 2, (నిజం న్యూస్)సింగరేణి ఆర్జీ వన్ ఎస్ అండ్ పి సి డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డు లకు టార్చిలైట్లు ఫైబర్ లాఠీలు అర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అందజేశారని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అర్జీ వన్ ఎస్ అండ్ పి సి డిపార్ట్మెంట్ కార్యదర్శి రెడ్డి వెంకట్ స్వామి పేర్కొన్నారు. సోమవారం అర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో..రెడ్డి వెంకట్ స్వామి మాట్లాడుతూ...గత కొన్ని నెలల క్రితం అర్జీ వన్ చెక్ పోస్ట్ లలో ఆధునిక వసతులు కల్పించాలని,ఫర్నీచర్ ఏర్పాటు చేయాలని మరియు సెక్యూరిటీ గార్డు లకు టార్చిలైట్లు ఫైబర్ లాఠీలు,డ్రెస్ మెటీరియల్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన మేరకు,యాజమాన్యం స్పందించి వాటిని అమలు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. చెక్ పోస్ట్ లలో ఫర్నిచర్ ఏర్పాటు తో పాటు, సెక్యూరిటీ గార్డు లకు టార్చిలైట్లు ఫైబర్ లాఠీలు అందజేసిన అర్జీ వన్ జనరల్ మేనేజర్ కు ఏఐటియుసి పక్షాన, సిబ్బంది తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సెక్యూరిటీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి పక్షాన ఎప్పటికప్పుడు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి దృష్టికి తీసుకెళ్ళిన సందర్భంగా వాటిని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్న వీరారెడ్డి కి కూడా సిబ్బంది పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో.. జూనియర్ ఇన్స్పెక్టర్ లు చంద శ్రీనివాస్,మహ్మద్ అక్బర్ అలీ, జమెదార్లు బి. తిరుపతి,మురళి కృష్ణ,బోయిన ఓదెలు,శ్రీనివాస్,మొండయ్య,కె.సదానందం, ఇంటెలిజెన్స్ టీం రాధాకృష్ణ,మధు, తిరుపతి,రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జిల్లాస్థాయిలో..ప్రిసైడిశీగ్,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు..





**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ**

**మునిసిపల్ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా..**

రామగుండం ఫిబ్రవరి 2, (నిజం న్యూస్)మునిసిపల్ సాధారణ ఎన్నికల నిర్వహణలో.. భాగంగా..సోమవారం ఎన్ టి పి సి కాకతీయ కల్యాణ మండపంలో జిల్లా స్థాయిలో ప్రిసైడింగ్,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ పర్యవేక్షణలో.. నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో శిక్షకులు కేడం శ్రీనివాస్,ఎన్. రాజేందర్ రెడ్డి,కె.కృష్ణా రెడ్డి,జి.అంజన్ కుమార్ లు పి ఓ లు,ఎ పి ఓ లు పోలింగ్ రోజు నిర్వర్తించాల్సిన విధుల గురించి అవగాహన కల్పించారు.పి.ఓ లు,ఎ పి ఓ లుగా అంతర్గాశీ,ధర్మారం, ఎలిగేడు,జూలపల్లి,ఓదెల, పాలకుర్తి,పెద్దపల్లి, శ్రీరాంపూర్,సుల్తానాబాద్ తదితర మండలాలకు చెందిన ఉపాధ్యాయులను ఎంపిక చేసారు. రామగుండం నగర పాలక సంస్థ నుండి,332 మంది,పెద్దపల్లి మునిసిపల్ నుండి 89 మంది,మంథని మునిసిపల్ నుండి 31 మంది,సుల్తానాబాద్ నుండి 36 మంది పి ఓ లుగా ఎంపిక కాగా ఉదయం పూట వారికి శిక్షణ ఇచ్చారు.అంతే మొత్తంలో ఉన్న అసిస్టెంట్ పి ఓ లకు మధ్యాహ్నం శిక్షణ ఇచ్చారు. మంథని,పెద్దపల్లి,సుల్తానాబాద్ మునిసిపల్ కమిషనర్ లు మనోహర్,వెంకటేష్,రమేష్,నగర పాలక సంస్థ ఎస్ ఇ గురువీర,అసిస్టెంట్ కమీషనర్ వెంకటేశ్వర్లు,ఆర్.ఓ ఆంజనేయులు సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్.మున్సిపల్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమశీలో.. పాల్గొన్నారు.జిల్లా ఎన్నికల పరిశీలకులు కె.పద్మజా రాణి శిక్షణా శిబిరాన్ని సందర్శించారు.

# మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి.

**- కురవి మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీడీవో కి వినతి పత్రం అందజేత.**

మహబూబాబాద్ జిల్లా,కురవి,(నిజం చెపుతాం), జనవరి, 02 : కురవి ఎంపీడీవో గారిని కలిసి మేము సర్పంచ్లుగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచ్ లు బిల్లులు రాక మేము ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు పడుతున్నామని మాజీ సర్పంచ్లు ఎంపీడీవో ముందు తమ ఆవేదనను తెలపడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీవో సానుకూలంగా స్పందించి త్వరలోనే మీ యొక్క పెండింగ్ బిల్లులు ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుగులోతు



రవినాయక్,మాజీ సర్పంచ్లు మస్తాన్,మంగిలాల్,అమ్రీ బాయ్,నరేష్, లాలు,విజయ్,మాజీ ఉప సర్పంచ్ లు దేవేందర్,చింగ్య నాయక్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం ఇంకా బ్రతికే ఉందని చాటుకున్న ఎల్లంబావి ఉపసర్పంచ్ సామిడి శ్రీనివాస్ రెడ్డి



చౌటుప్పల్ రిపోర్టర్ వర్కాల రఘురామ్ ఫిబ్రవరి 2 ( నిజం చెప్పుతాం )యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండల్ ఎల్లంబావి గ్రామ ఉపసర్పంచ్ సామిడి శ్రీనివాస్ రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా ఎల్లంబావిలో నివసిస్తున్న నాగేళ్ళ హుస్సేన్ కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నంది చూడలేక మనసు చలించి మానవత్వం ఇంకా బ్రతికే ఉందని తన రూపంలో చాటుతూ ఆ పేద కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందించడం జరిగింది. నాగేళ్ళ హుస్సేన్ కు రెండు కిడ్నీలు ఫెయిల్ కావడంతో ఇబ్బంది పడుతున్నాడు స్థానిక కంపెనీ లో కొన్ని సంవత్సరాలుగా పని చేస్తూ తన సొంత గ్రామాన్ని వదిలి జీవన ఉపాధి కొరకు ఎల్లంబావి గ్రామంలో నివసిస్తున్నారు. ఎల్లంబావి గ్రామ ఉప సర్పంచ్ నాగేళ్ల హుస్సేన్ కుటుంబాన్ని ప్రత్యేక ముగా కలిసి వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకుని వారికి వైద్య ఖర్చులకు 5000 రూపాయలు అందజేయ్యడం జరిగినది. తనకు ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే నా వంతుగా చేతనైనంత సహాయం చేస్తానని ఆ కుటుంబానికి భరోసా కల్పిస్తూ మాట ఇవ్వడం జరిగినది. గతంలో కూడా ఒక కుటుంబానికి పెద్ద దిక్కు అయినా చేర్కు ధనమ్మ మరణించిన్నప్పుడు ఆ నిరుపేద కుటుంబం దిక్కు తోచని పరిస్థితి లో చిన్నాభిన్నం అయిన సందర్భంలో ఆ కుటుంబానికి తాను ముందుండి ఆమె యొక్క అంత్యక్రియలకు కూడా తన చేతనైనంత 25000 రూపాయలతో ఆమె అంత్యక్రియలకు జరిగే ఖర్చులు స్వయంగా తానే భరించడం జరిగినది. ఎల్లంబావి గ్రామ ఉపసర్పంచ్ గా అతి చిన్న వయసులో ఎనలేని సేవలు చేస్తూ మానవత్వాన్ని చాటుతూ మంచి మనసుతో ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరితో కలుపుకుంటూ గ్రామ ప్రజలకు అండగా ఉంటూ తనకు తోచినంత సహాయ సహకారాలు అందిస్తున్నారు.తను ఆ కుటుంబంతో మాట్లాడుతూ మీకు సహాయం చేయడం చాలా సంతోషకరం గా ఉందని ఆనందం వ్యక్త పరిచారు. అలాగే మునుముందు ఇంకెన్నో మంచి పనులు చేస్తూ గ్రామ ప్రజలతో కలసి మెలసి ఉంటూ ప్రజల మెప్పును పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నారు.ఇట్టి కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# 32వ వార్డులో బిజెపి అభ్యర్థి మేడి సుమలత కోటేష్ ఇంటింటి ప్రచారం



**- అవకాశమిస్తే సంపూర్ణ అభివృద్ధి చేస్తా : వార్డు ప్రజలకు హామీ**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 02(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక తారకరామా నగర్ 32వ వార్డుకు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా మేడి సుమలత కోటేష్‌కు పార్టీ బీ-ఫారం అందజేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బిజెపి పార్టీ అభ్యర్థి 32వ వార్డులో గడప గడపకు తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను కలిసిన మేడి సుమలత కోటేష్ మాట్లాడుతూ,వార్డులో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించి సమగ్ర అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో బిజెపి పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను. ఇప్పటి వరకు అన్ని పార్టీలకు ప్రజలు అవకాశం ఇచ్చారు. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు. ఒకసారి నాకు అవకాశం ఇస్తే, నిత్యం ప్రజల్లో ఉంటూ వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తాను అని తెలిపారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా పార్టీ కార్యకర్తలతో ప్రజలను కలిసి,తమ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుకు వేసి 32వ వార్డు కౌన్సిలర్‌గా గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. వార్డు ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ తమ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు,వార్డు కమిటీ సభ్యులు,మహిళా నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బీర్లకంటి సుధీర్ కుమార్ జన్మదిన వేడుకలు




చౌటుప్పల్,ఫిబ్రవరి02,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణం ప్రముఖ రియల్ ఎస్టేట్ అధినేత బీర్లకంటి సుధీర్ కుమార్ జన్మదిన వేడుకలను ఆయన మిత్రులందరు కలిసి వారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఆయనకు శాలువా కప్పి సన్మానం చేసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆరెగూడెం ఉపసర్పంచ్ నిమ్మల సత్యనారాయణ,ఎల్లంకి వెంకటేష్ గౌడ్,సంస్థాన్ నారాయణపురం కంఠమహేశ్వర స్వామి దేవాలయం మాజీ అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ గౌడ్,పాప గళ్ళ మహేష్,యాట రమేష్,పిట్టల కృష్ణ,కస్తూరి లింగస్వామి,పగిళ్ల భాస్కర్ రెడ్డి,శ్రీధర్,సంజయ్,తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్



మునుగోడు ఫిబ్రవరి 02 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని కమ్మగూడెంలో గల మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాలను సోమవారం ఉదయం సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,వార్డు సభ్యులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు..విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు..వంటగది,స్టోర్ రూమ్ లోని సరుకులు బియ్యం, నూనె, పప్పు దినుసులు, వంట సరుకులను,మెనూ రిజిస్టర్ ను పరిశీలించారు..విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు...పాఠశాలలో జరిగిన మాక్ డ్రిల్, ప్రేర్ లో పాఠశాల విద్యార్థులు సర్పంచ్ ,వార్డు సభ్యులకు ఘనంగా స్వాగతం పలికారు..విద్యార్థుల నుండి సర్పంచ్ గౌరవ వందనం స్వీకరించారు..ఈ సందర్భంగా సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో కచ్చితంగా మెనూ పాటించాలన్నారు.పాఠశాలలో మెరుగయిన సౌకర్యాలు కల్పించడానికి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి సహకరిస్తామన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యరాణి,వార్డు సభ్యులు పందుల గంగాధర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు...

# యువత మత్తుకు బానిస కావద్దు

**- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి02,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మద్యపానశీ,ధూమపానం నిషేధం,ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కాపాడుకోవడానికి ఆధ్యాత్మిక యోగ ధ్యానం అలవర్చుకోవాలని ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని యువత మత్తుకు బానిస కాకుండా ఉండాలని అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,సర్వేజన సుఖినోభవంతు ఫౌండేషన్ చైర్మన్ సోమ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ
యువత మేలుకో,మత్తుకు బానిస కావద్దు మద్యం మత్తులోమీ బతుకును ఆగం చేసుకోవద్దు,మీ కుటుంబ సుఖశాంతులను దూరం చేసుకోవద్దు.మత్తు కాదు... నీ ఆరోగ్యమే



ముఖ్యం.యోగ,ధ్యానంతో
జీవితాన్ని మెరుగుపరుచుకోవలని అన్నారు.ఈ సందర్భంగా ప్రాచీన శివాలయం నుండి ర్యాలీగా నారాయణపూర్ పురవీధుల గుండా ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దేశిడి నరేందర్ రెడ్డి,ప్రభావతి,కొండ్రెడ్డి నరసింహ,వార్డు మెంబర్లు కట్ల వనజ భాస్కరాచారి,బల్గూరి శివ,మారగోని శంకర్ గౌడ్,చిలువేరు సైదులు,తదితరులు,పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయం ఖాయం: ఎండి. బాబా



ఆలేరు ఫిబ్రవరి 2 (నిజం చెపుతాం)ఆలేరు మున్సిపాలిటీలోని 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ఆలేరు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి.బాబా ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,సన్నబియ్యం పంపిణీ,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,గృహ జ్యోతి వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు.అలాగే గోదావరి జలాలను ఆలేరు నియోజకవర్గానికి తీసుకువచ్చి చెరువులను నింపి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకే దక్కుతుందని ఎండి.బాబా పేర్కొన్నారు.

# శవ రాజకీయాలకు జీవం పోస్తున్న ఊసరవెల్లి ధర్పల్లి

**పాలమూరు నుండి వలస వచ్చిన ధర్పల్లి బీసీల ద్రోహి**

**పార్టీలు వేరైనా సుధీర్ రెడ్డి ధర్పల్లి ఒక తాను బిడ్డలే**

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ బొంగు వెంకటేష్ గౌడ్**



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి02,(నిజం చెపుతాం):ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అవిభాజ్య కర్మన్ ఘట్ డివిజన్ నుండి లింగోజిగూడ డివిజన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ రాజ్యాధికార పార్టి ఆఫిసియల్ స్పోక్స్ పర్సన్ బొంగు వెంకటేష్ గౌడ్ అని అన్నారు.లింగోజిగూడ డివిజన్ కు జరిగిన కార్పొరేటర్ ఎన్నికలలో మాజీ కౌన్సిలర్ ఎల్బీనగర్ మున్సిపల్ చైర్మన్ దివంగత ఆకుల రమేష్ గౌడ్ కార్పొరేటర్ గా ఎన్నిక కావడం జరిగింది.ఆయన ప్రమాణ స్వీకారం చేయకుండానే కరోనా సమయంలో ఆరోగ్యం సహకరించక అకాల మరణం చెందారు.ఆయన మరణంతో డివిజన్ ఖాళీ అయింది.ఆయన దశదినకర్మ రోజున ఈ డివిజన్ కు ఉప ఎన్నిక గనుక వస్తే ఇక్కడ ఎవరిని పోటీలో పెట్టొద్దు వారి కుటుంబశీ నుండి ఒకరికి అవకాశం ఇచ్చి ఏకగ్రీవంగా ఎన్నుకుందాము అని అందులో నేనే మొదటి సంతకం చేస్తాను అని ధర్పల్లి అన్నారు.కానీ మాట మార్చి వక్రబుద్ధితో నాకు వచ్చిన అవకాశాన్ని ఎందుకు వదులుకుంటానని చెప్పి టీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కుమ్మక్కై ఇక్కడ మీరు అభ్యర్థిని పెట్టొద్దు నాకు ఎన్నికలలో సహకరించాలి అని గురు శిష్యులు సుధీర్ రెడ్డిని ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి వేడుకున్నాడు.సుధీర్ రెడ్డి కేటీఆర్ తో మాట్లాడి లింగోజిగూడ డివిజన్ కు జరిగే ఉప ఎన్నికలలో అభ్యర్థిని పెట్టకుండానే ధర్పల్లి రాజశేఖర్ రెడ్డికి బయటనుండి మద్దతు ఇచ్చి ఆయన గెలుపులో భాగస్వామ్యం అయ్యారు.సీనియర్ నాయకులు దివంగత ఆకుల రమేష్ గౌడ్ కుమారుడు ఆకుల అఖిల్ గౌడ్ బిజెపి పార్టీ అభ్యర్థిగా బరిలో నిలబడితే అది చూసి ఓర్వలేని ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఎలాగైనా ఓడగొట్టాలని సుధీర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి ఇద్దరు చేతులు కలిపి అఖిల్ గౌడ్ ను ఓడగొట్టారు.కాంగ్రెస్ పార్టీకి ఏకైక కార్పొరేటర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,2023న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒక బీసి బిడ్డ మధు యాష్కిగౌడ్ ను కూడా దగ్గరుండి ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఓడ కొట్టాడు అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ పూర్తిగా విశ్వసిస్తుంది.ఎల్బీనగర్ నియోజకవర్గం లో బీసీలు అంటే గిట్టదు బీసీ నాయకత్వము బలపడుతుంటే ఓర్చుకోలేడు.అందుకనే కావాలని బైరామల్ గూడ ఫ్లైఓవర్కుఆకుల రమేష్ గౌడు పేరు పెడితే బీసీలు రాజకీయంగా ఏకమవుతారు సంఘటితమవుతారని దివంగత వంగ మధుసూదన్ రెడ్డి పేరు పెట్టాలని జిహెచ్ఎంసి లో లెటర్ పెట్టాడు నీ పార్టీ వేరు ఆయన పార్టీ వేరు అయినప్పటికీ నీకులం ఆస్తిత్వం కాపాడటం కోసం ఇంత దిగజారుతావా అని దుయ్యబాట్టారు.ఇది నీ రాజకీయ జీవిత సమాధికి పరాకాష్ట అని అన్నారు.

# రెబల్ పోరువైపు దూకుడు!?

**- ప్రధాన పార్టీల్లో "బీ,ఫామ్" చిచ్చు, బుజ్జగింపుల్లో బడా లీడర్లు.?**

**- పార్టీ కొరకు "రక్తాన్ని దార పొసమ్", పోరులో వెనకడుగు వేసేది లేదు.?**

**- బి ఫామ్ దక్కకుంటే "రెబల్ పోరుకు సై" అంటున్న అభ్యర్థులు,"40 అభ్యర్థులు" రెబల్ బరిలో,!?**

**- వెనకడుగు వేసే ప్రసక్తి లేదు, ప్రజలకు అన్యాయం చేయలేం.!?**

**- ప్రధాన పార్టీ అభ్యర్థుల్లో బీఫామ్ రగడతో ఓట్ల చీలికల తో నష్టం వాటిల్లక తప్పదు.!?**

**- నేడు తేలనున్న అసలైన అభ్యర్థుల జాబితాతో, జిల్లా కేంద్రంలో టెన్షన్ వాతావరణం.!?**

భూపాలపల్లి జనవరి 2 (నిజం న్యూస్)

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పోరు, ఒక కొత్త మలుపు తిరగనున్నట్లు స్పష్టమైన సంకేతాలు కనబడుతున్నాయి, భూపాలపల్లి సింగరేణి వ్యవస్థ కావడం, చైర్మన్ పీఠం తో పాటు, కౌన్సిలర్ అభ్యర్థుల పోరు, ఎక్కువ ప్రాధాన్యత కు సంతరిస్తుంది. దీని దృష్టిలో పెట్టుకొని, ఇప్పటికే భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని 30 వార్డుల్లో, 166 అభ్యర్థుల దరఖాస్తు చేసుకొని పోటీకి సిద్ధంగా ఉన్నారు. ఇదే క్రమంలో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు,136 అభ్యర్థులు 30 వార్డుల్లో పోటీకు సిద్ధంగా ఉన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులందరూ, ప్రధాన పార్టీ గుర్తుతో ప్రజల ముందుకు వెళ్ళుటకు, అంత సిద్ధం చేసుకుని ఉన్న క్రమంలో, ప్రధాన పార్టీలో కొందరు అభ్యర్థులకు మాత్రమే పార్టీ బీఫామ్ అందించడం జరుగుతుంది అన్న సంకేతాలు రావడంతో, మిగిత అభ్యర్థులకు బుజ్జగింపులు చేస్తున్నట్లు తెలుస్తుంది, కానీ అభ్యర్థులు మాత్రం ససే మీరా, రెబల్ తమ దూకుదు ప్రారంభిస్తున్నట్లు, భూపాలపల్లి పట్టణంలో ప్రధాన పార్టీల అభ్యర్థుల పేరుతో చర్చలు కొనసాగడం జరుగుతుంది.

### ప్రధాన పార్టీలో "బీ,ఫామ్" చిచ్చు, బుజ్జగింపులో బడా లీడర్లు.?

ఇప్పటికీ 30 వార్డులకు సంబంధించి ప్రధాన పార్టీల కు చెందిన అభ్యర్థులు 136 దరఖాస్తులు సమర్పించి ఉండగా, మంగళవారం నాడు నామినేషన్ల ఉపసంహరణ రోజు కావడం తో పార్టీ అధిష్టానాల నుండి వచ్చిన సంకేతాలకు బడా నాయకులు అమలు చేస్తూ పోటీ కొరకు నామినేషన్ పత్రాలు దాఖలు చేసి ఉన్న మిగతా అభ్యర్థుల ఉపసంహరణ కొరకు, బుజ్జగింపులు కొనసాగిస్తున్నట్లు విశ్వనీయ సమాచారం, కానీ ప్రధాన పార్టీలో ఇప్పుడు, పార్టీల్లో బీఫామ్




చిచ్చు ప్రారంభమైందని, కొందరు వ్యక్తులకు బి ఫాం అందించడం మిగతా అభ్యర్థులకు, బుజ్జగింపులు కొనసాగించడంతో, ప్రధాన పార్టీల్లో అభ్యర్థులు మరియు పార్టీ మధ్య చిచ్చు కు తెర లేపడంతో, పోటీలో అభ్యర్థులు ఎవరు కొనసాగుతారు అనేది ప్రధాన పార్టీల్లోనే అలాగే పార్టీ ఓటు బ్యాంకుకు ఒక సవాలుగా మారింది.

### పార్టీ కొరకు "రక్తాన్ని దార పొసమ్", పోరులో వెనకడుగు వేసేది లేదు.?

ఇక ప్రస్తుతం ప్రధాన పార్టీల నుండి ఆశాభావులు పెద్ద మొత్తంలో, పోటీ కొరకు నామినేషన్లు అందించి ఉన్న క్రమంలో, బుజ్జగింపులు వ్యవహారం తెరపైకి రావడం, జీర్ణించుకోలేకపోతున్నారు అసలు సిసలైన ప్రధాన పార్టీల కార్యకర్తలు, కష్టర్లు పార్టీ వెనువెంట ఉండి, పార్టీ అభ్యున్నతి కొరకు జండా మోసాము, నేడు పార్టీలకు ఉన్న స్థానాలు ప్రజల్లో పలుకుబడి, మా యొక్క శ్రమ మరియు రక్తాన్ని ధార పోసి, పార్టీలకు ఈ స్థితికి తీసుకురావడం, అలాంటి మాకు పార్టీలు, గుర్తింపు ఇవ్వకుండా ఇతరులకు బి ఫాం అందిస్తే, వెనకడుగు వేసేది లేదని, ప్రజల్లో పార్టీ కొరకు కష్టపడి ప్రజా ఆదరణ సాధించి, పార్టీ కొరకు ఎంతో కష్టపడ్డాం, ఒకవేళ పార్టీ మాకు గుర్తించకుంటే, ప్రజలు తమకు ఆశీర్వదిస్తారని నమ్మకం ఉందని, తమకు వచ్చిన ఈ అవకాశాన్ని వదిలిపెట్టుకునే ప్రసక్తి లేదని, రెబల్ బరిలో నైనా ఉండి, తమ అదృష్టాన్ని పరిష్కరించి ఉంటామని, తాము చేసిన కష్టాన్ని ప్రజలు గమనించి తమకు ఆశీర్వదిస్తారని, చెప్పుకు వస్తున్నారట కొందరు ప్రధాన పార్టీ అభ్యర్థులు.

### బి ఫామ్ దక్కకుంటే "రెబల్ పోరుకు సై" అంటున్న అభ్యర్థులు,"40 అభ్యర్థులు" రెబల్ బరిలో,!?

జిల్లా కేంద్రానికి సంబంధించి నగర పోరు, ప్రధాన పార్టీ అభ్యర్థుల్లో బీఫామ్ చిచ్చు, పెద్ద మొత్తంలో రెబల్ పోరు బరిలో కొనసాగి దిశకు, వెళ్లే పరిస్థితి కనబడుతుందని జిల్లా కేంద్రంలో, ప్రధాన పార్టీ అభ్యర్థులతో పాటు ఓటర్లలో హాట్ టాపిక్ గా నడుస్తున్న చర్చ, ప్రధాన పార్టీలకు సంబంధించి పెద్ద మొత్తంలో నామినేషన్లు దాఖలు కావడం చివరికి పార్టీ కొరకు, పనిచేసిన అభ్యర్థులను బి ఫామ్ అందకుండా పోతుంది అనే, సంకేతాలు జిల్లా నగర పోరులో, ప్రధాన పార్టీలకు రెబల్ పోరు తాకిడి వైపు దూసుకు వెళుతుంది అని చర్చ ఇప్పుడు ఊపందుకుంది. తమకు పార్టీలో గుర్తింపు ఉండకపోవడం, చివరి సమయానికి బుజ్జగింపులతో సద్దు కపోయి పరిస్థితి లేదని, ఆయా ప్రధాన పార్టీల కు సంబంధించిన అభ్యర్థు సుమారు 40 మంది, ఆయా అవార్డుల్లో రెబల్ బరిలో కొనసాగుటకు నిశ్చయించుకున్నట్లు తెలుస్తుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు పెద్ద మొత్తంలో రెబల్ బరిలో కొనసాగితే, పార్టీలకు ఓట్ల చీలిక ఎదురై, ప్రధాన పార్టీ అభ్యర్థులకు నష్టం వాటిల్లే పరిస్థితి ఎదురుగాక తప్పదు.

### వెనకడుగు వేసే ప్రసక్తి లేదు, ప్రజలకు అన్యాయం చేయలేం.!?

వీళ్ళ తరబడి పార్టీల కొరకు రాత్రి పగలు తేడా లేకుండా ప్రజల మధ్య, పార్టీ అభ్యున్నత కొరకు పాటుపడిన నాకు, ప్రజలు తమ కష్టాన్ని, పార్టీల కొరకు చేసిన పనులు, ప్రజల్లో ఆదరణ నేటికీ కొనసాగుతుందని, ఫలానా పార్టీ అభ్యర్థిగా మాకు, ప్రజల వద్ద గుర్తింపు ఉందని, మేము ఇలాంటి పదవి లేనప్పటికీ కూడా ప్రజలకు చేసిన సేవలను ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు, తమకు ఈసారి అవకాశం ఇస్తారని, బలమైన నమ్మకం ఉందని చెప్పుకొస్తున్నారట రెబల్ బరిలో ఉండే అభ్యర్థులు. ఇక ప్రధాన పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు పెద్ద మొత్తంలో బరిలో కొనసాగడం ఖాయం అని, వస్తున్న చర్చ ప్రధాన పార్టీలకు తలనొప్పితో పాటు ఓట్ల చీలికతో, ఆయా ప్రధాన పార్టీల గుర్తుతో పోటీ చేసే అభ్యర్థుల ఓటమికి బాలయ్య సంకేతాలు కూడా, కనబడుతున్నాయి అని అంటున్నారు జిల్లా కేంద్ర వాసులు, నగర ఎన్నికల పోరు బరిలో దరఖాస్తులు చేసుకున్న ఇప్పటికీ 166 అభ్యర్థుల్లో నేడు మంగళవారం నాటికి ఉపసంహరణ, ప్రధాన పార్టీ బీఫామ్ అందించడం, పార్టీ అభ్యర్థుల గుర్తుతో పేర్లు ఖరారు చేసే రోజు కావడంతో, ఒకవైపు పెద్ద మొత్తంలో అభ్యర్థులు ఆశాభావులు ఉండడం మరోవైపు బీఫామ్ అందించే విషయంలో అధిష్టానాలు, అంతర్గతంగా కొందరికి సానుకూలంగా స్పందించి వారికి బీఫామ్ కేటాయించి ఆలోచన, మిగతా వారికి బడా నాయకుల బుజ్జగింపు, ప్రధాన పార్టీల నుండి చివరికి అభ్యర్థుల ఖరారు అయ్యే రోజు నేడు కావడంతో జిల్లా కేంద్రంలోని రాజకీయ వ్యవస్థ లు టెన్షన్ వాతావరణం నెలకొంది, మరోవైపు జిల్లా కేంద్ర ఓటర్లు సైతం తమకు అనుకూలంగా ఉన్న అభ్యర్థి పార్టీ గుర్తు వస్తుందో లేదో అనేది, ఓటర్లు సైతం ఎదురుచూడడం మరింత, టెన్షన్ వాతావరణాన్ని జిల్లా కేంద్రంలో నెలకొల్పింది. అధిష్టానాల నిర్ణయం పార్టీల గెలుపుకు నాంది పలుకుతుందా లేక రెబల్ పేరుతో ఓట్ల చీలికతో, రెబల్ అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులకు గెలుపును అందించేలా చేస్తుందో,బి ఫామ్ చిచ్చు ఎటువైపు దారితీస్తుంది అనేది వేచి చూడాలి.

## పీవీ నరసింహారావు వైద్య కళాశాల వారిచే నిర్వహించబడుతున్న ప్రత్యేక పశువైద్య శిబిరం



ఫిబ్రవరి 2 (నిజం చెపుతాం )కోటగిరి మండల కేంద్రంలో పీవీ నరసింహారావు వైద్య కళాశాల వారిచే నిర్వహించబడుతున్న ప్రత్యేక పశువైద్య శిబిరాన్ని కోటగిరి మండలం రాంపూర్ విలేజ్ లో నిర్వర్తించడం జరిగింది గ్రామ సర్పంచ్ రాహుల్ నాయక్ మరియు సీనియర్ పొలిటికల్ నాయకుడు రవీందర్ గారుశ్రీనివాస్ గారు మరియు పశు వైద్య డాక్టర్లు మరి వారి యొక్క బృందం బాన్సువాడ నియోజకవర్గం సేవా కార్యకర్త తోట శ్రీకాంత్ గారు హాజరు కావడం జరిగింది

## పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**- సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 2 : (నిజం చెప్పతాం న్యూస్) కొత్తగూడెం. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ను సోమవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని అన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.వర్టికల్స్ వారీగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాద నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం అక్కడ విధులలో ఉన్న సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్,ఎస్సై శ్రీనివాస్,టీజీఎస్పీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి.



**రాష్ట్రాల హక్కులను లాక్కునే చర్యలు బడ్జెట్లో పెట్టిన బిజెపి.**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్.**

భద్రాచలం ఫిబ్రవరి 02(నిజంచెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేటాయించిన నిధులు తీవ్ర నిరాశ కలిగిస్తున్నాయి. అని జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ అన్నారు.దేశ భవిష్యత్తును నిర్మించే విద్యారంగాన్ని ప్రాధాన్యంగా చూడాల్సిన సమయంలో, కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా పక్కన పెట్టింది. ఈ బడ్జెట్లో మొత్తం విద్యారంగానికి కేటాయించిన మొత్తం రూ.1,39,289 కోట్లు మాత్రమే, ఇది మొత్తం కేంద్ర బడ్జెట్లో సుమారు 2.6 శాతం మాత్రమే. జీడీపీలో విద్యకు 6 శాతం ఖర్చు చేయాలనే లక్ష్యానికి ఇది చాలా దూరంగా ఉంది.పాఠశాల విద్యకు కేటాయింపు - మూసివేతల మధ్య నిధుల కోత: కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు కేటాయించిన మొత్తం రూ.83,562 కోట్లు మాత్రమే. ప్రభుత్వ పాఠశాలల్లోఉపాధ్యాయుల కొరత, మౌలిక సదుపాయాల లేమి కొనసాగుతున్నప్పటికీ, నిధుల పెంపు జరగలేదు. మరోవైపు దేశవ్యాప్తంగా వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే విధానం అమలవుతుండటం అత్యంత ఆందోళనకరం. గ్రామీణ ప్రాంతాలు, పేద కుటుంబాల పిల్లలకు దగ్గరలోని పాఠశాలలు లేకుండా చేస్తున్న ఈ విధానం విద్యను హక్కు నుండి దూరం చేసే ప్రయత్నంగా మారుతోంది. ఈ బడ్జెట్లో పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచకపోవటం వలన ఇంకా వెనుక బడే అవకాశం ఉంది.ఉన్నత విద్యకు కేటాయింపు విశ్వవిద్యాలయాల బలహీనత:కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగానికి కేటాయింపులను పెంచి, ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం నిలిపివేసి, విశ్వవిద్యాలయాలు, సాంకేతిక విద్యా సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. దేశ అభివృద్ధికి మూలాధారం విద్యనే అన్న సత్యాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలి. ఈ కార్యక్రమంలో పడగ ఇందు, తుర్రం రాణి, కోసం సుమలత, మడకం రమ, బన్నీ సురేష్, కుమార్, నరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## "సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సులు"

అనంతగిరి నిజం చెపుతాం న్యూస్ ఫిబ్రవరి 2:స్థానిక సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారి సహకారంతో మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాలు జరుగుచున్నది. దీంట్లో భాగంగా 2025-2026 ఆర్థిక సంవత్సరం సంబంధించి గత జూన్ నెల 2025 సంవత్సరం నుంచి ఇప్పటివరకు సుమారు 757 సెషన్స్ ద్వారా 50159 మంది కమ్యూనిటీ మెంబర్లను కవర్ చేసి వారికి మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమమును అనకాపల్లి జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లా, కాకినాడ జిల్లా, మరియు విశాఖపట్నం ఈ నాలుగు జిల్లాల్లో ప్రజలకు మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించుట జరుగుచున్నదని సమిద సంస్థ కార్యదర్శి డి వీరభద్రరావు తెలియజేశారు.దీంట్లో భాగంగా ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారి సహకారంతో సుమారు 25 మంది వాలంటీర్లకు శిక్షణ కల్పించి వారిద్వారా నాలుగు జిల్లాలు 757 క్యాంపుల ద్వార సుమారు 50159 మంది కమ్యూనిటీని కవర్ చేస్తూ వారికి మానసిక అవగాహన పై చైతన్యం చేయడం జరిగింది. ప్రతి ఒక్కరు ఏదో రకమైన మానసిక సమస్యతో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని వాటిని ప్రారంభ దశలోనే గుర్తించి దానికి కావాల్సిన పరిష్కారం కౌన్సిలింగ్ ద్వారా పొందవచ్చునని అందుకొరకు ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారు టోల్ ఫ్రీ నెంబర్ను మరియు సైకాలజిస్ట్ ను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలియజేశాం. దీంట్లో ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 50 క్యాంపుల ద్వారా 2731 మంది కమ్యూనిటీని, అనకాపల్లి జిల్లాలో 611 క్యాంపుల ద్వారా గా 40,550 మంది కమ్యూనిటీని, కాకినాడ జిల్లాలో 62 క్యాంపుల ద్వారా 4897 మంది కమ్యూనిటీని మరియు విశాఖపట్నం అర్బన్ ప్రాంతంలో 34 క్యాంపుల ద్వారా 1978 మందిని కవర్ చేయడం జరిగింది. 0ముఖ్యంగా మానసిక ఆరోగ్యం అనేది బయట కనిపించని ఒకసమస్య అని ఆ సమస్య నుంచి బయటపడాలంటే తగు కౌన్సిలింగ్ ద్వారా సరిచేసుకో వచ్చని అదేవిధంగా ప్రవర్తనలో మార్పును గమనించి తగిన కౌన్సిలింగ్ తీసుకొని తగిన పరిష్కారం దొరుకుతుందనీ వివరించాము. సెషన్ నిర్వహిస్తున్న సమయంలో తీసుకున్న సమాచారమును విశ్లేషణ చేసుకొని సమస్యను గుర్తించిన వారికి తగిన సలహాలు సూచనలు ఇస్తూనే సెషన్కు హాజరైన వారిలో 10% కమ్యూనిటీ సూచనలు మేరకు స్క్రీనింగ్ కూడా నిర్వహించడం జరిగింది. స్క్రీన్ లో భాగంగా వర్గాలుగా మానసిక ఆరోగ్య స్థితి అనేది మనశీ గమనించవచ్చు. దాంట్లో భాగంగా మానసికంగా బాధపడుతున్న వ్యక్తులు సంభవించే మార్పులకు కొన్ని ఉదాహరణలు కూడా తెలియజేయడం జరిగింది ఒకటి ప్రవర్తనలో మార్పు కారణం లేకుండా విపరీతమైన కోపం అనేది వేషం మద్యం సేవించడం లేదా సిగరెట్లు త్రాగడం ప్రారంభించడం స్నేహితులు మరియు కుటుంబ సభ్యులను కలవాలని అనుకోక పోవడం, పరిస్థితులను నివారించడానికి నిర్ణయాలు తీసుకోవడంలో ఎక్కువ సమయం కేటాయించడం, వింత లేదా ప్రతికూల ఆలోచనలు, చదువుపై హఠాత్తుగా విద్యార్థులు ఆసక్తి తగ్గిపోవడం, మేము మా కార్యక్రమము ద్వారా వివరించాము. మానసిక ఆరోగ్యం పొందాలంటే కొన్ని టిప్స్ కూడా తెలియజేయడం జరిగింది. ఏదైనా మనకు సమస్య వచ్చినప్పుడు తప్పకుండా మనకు బాగా ఇష్టమైన మరియు నమ్మకమైన వ్యక్తులతో మనము మనందరికీ సమస్యని షేర్ చేయడం గానీ వాళ్లతో గడపడం కానీ చేయొచ్చు తద్వారా మనకి ఒక రకమైన నమ్మకం ఏర్పడుతుందని, అదేవిధంగా నిద్రపోవడం, ఆహారం తినడం, సమయానికి చేయవలసిన పనిలేని దినచర్య నిర్వహించడం లాంటి విషయాలు చెప్పడం జరిగింది. మానసిక సమస్య అలాగే మద్యం లేదా ఇతర మత్తు పదార్థాలు తీసుకోకూడదని వివరించాము ఒత్తిడిని ఏ రకంగా ఎదుర్కోవాలి ఒక అన్న విషయానికి ఒక ప్రణాళిక రూపొందించుకోవాలి. అలాగే ఎప్పుడైతే మనం



మానసికంగా ఇబ్బంది పడుతున్నామో మన సన్నిహితులతో మనం ఉండాలి కానీ ఒంటరిగా ఉండకూడదు అలాంటి వ్యక్తిని మనం గమనించి గ్రూపులో మనం కలుపుకునేటప్పుడే ఆయన సమస్య నుంచి బయటికి రావడానికి అవకాశం ఉంటుందని మేము వివరించడం జరిగింది. సలహాలు సూచనలు ఇస్తూనే వారికున్న సమస్య గుర్తించి ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18 00 120 820 50 నెంబర్ ద్వారా వారి వ్యక్తిగత సమస్యలకు చక్కని కౌన్సిలింగ్ లభిస్తుందని తెలియజేశాము. అదే విధంగా ఈ కార్యక్రమమును ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్టు ప్రోగ్రాం ఆఫీసర్ బి సుధాకర్ ఎప్పటికప్పుడు ఫీల్డ్ విజిట్స్ ద్వారా గా సెషన్స్ లో పాల్గొని తగు సలహాలు సూచనలు చేస్తూ ప్రోగ్రామును సక్సెస్ ఫుల్ గా నిర్వహించుటకు సహకరించారు ఈనాటి కార్యక్రమంలో ఈనాటి కార్యక్రమమునకు సమిద సంస్థ కార్యదర్శి డి వీరభద్రరావు మరియు సంస్థ సిబ్బంది అయినా కర్రీ నాగేశ్వరరావు, ఎం అశ్వని, టీ నాగదుర్గ, ఎం వెంకటరమణ, కే సతీష్ కుమార్, జె రామారావు, ఎల్ వరహాలు బాబు, కే లక్ష్మి ఎస్ సంధ్యారాణి సిహెచ్ బాల నాగేశ్వరరావు, ఎం జ్యోతి మణిమాల,జె సాయి, కే రాణి, షేక్ ఖాదర్ వలీ, ఎన్ వి ప్రసాద్ రెడ్డి,బి పార్థసారథి, ఏ పద్మ, కె పద్మ, వై తేజశ్రీ లు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది

# అసంఘటితరంగ కార్మికులకు రక్త పరీక్షలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 2 : (నిజం చెప్పుతాం న్యూస్) కొత్తగూడెం. భవన నిర్మాణ, ఇతర అసంఘటిత రంగ కార్మికులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలో నిర్వహించారు. ఇందులో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్‌సి) హెల్త్ కేర్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగిన నిర్మాణ రంగ కార్మికులకు 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగానే చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్మిక సంక్షేమ శాఖ జారీ చేసిన లేబర్ కార్డు ఉన్నవారు పరీక్షలు చేయించుకునేందుకు అర్హులని తెలిపారు. కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య పరీక్షలకు వచ్చేటప్పుడు లేబర్ కార్డుతో పాటు ఆధార్ కార్డు వెంట తీసుకుని రావాలన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు కూలీ పని, తాపీ మేస్త్రీ, ప్లంబర్, టైల్స్, పాల్ సీలింగ్, ఎలక్ట్రిషన్, కార్పెంటర్, పేయింటర్స్, బ్రిక్స్ వర్కర్స్, గ్లాస్ వర్కర్స్ తదితర కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా ఆధునిక ఆరోగ్య పరీక్షలు బిపి, షుగర్, థైరాయిడ్, హెచ్‌డిఏ, బ్లడ్, మిటమిన్ డి, ఈసిజి, హైపటైటీస్ బి, సి, పిఎఫ్‌టి, ఊపిరితిత్తుల పరీక్షలు, కాన్సర్, ఎయిడ్స్ వంటి వ్యాధులకు పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షలు చేయించుకున్న పది రోజుల్లోపే కార్మికుల రిపోర్టులను మాన్యువల్‌గా వారికి అందించి ఆరోగ్య పరిస్థితిని వివరించనున్నట్లు చెప్పారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి ప్రభుత్వ దవాఖానల్లో వైద్యం అందించే ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. వైద్య శిబిరాల్లో పరీక్షలు చేయించుకున్న కార్మికులకు తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి పేరుతో ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌తో రూపొందించిన హెల్త్ స్క్రీనింగ్ కార్డులు ఇవ్వడంతో పాటు ఆరోగ్య వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని సూపర్‌వైజర్ ప్రవీణ్ తెలిపారు. నేడు 25 మందికి రక్త పరీక్షలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మహేష్, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, సర్పంచ్ బానోత్ కేస్లీ, ఉప సర్పంచ్ తోటరాజు, భవన నిర్మాణ సంఘం నాయకుడు రాములు పాల్గొన్నారు.

# సమీకృత వ్యవసాయంతోనే రైతులకు సుస్థిర ఆదాయం





**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**
**- తక్కువ పెట్టుబడి - ఎక్కువ లాభం**
**- కౌజు పిట్టల పెంపకంపై కలెక్టర్ ప్రశంసలు.**
**- ఆదర్శంగా నిలుస్తున్న యువ రైతులు:**
**- సేంద్రియ, ఆధునిక సాగు పద్ధతులపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలం,

రైతులు కేవలం ఒకే రకమైన పంటపై ఆధారపడకుండా, సమీకృత వ్యవసాయ విధానాన్ని, అనుసరించడం ద్వారానే స్థిరమైన మరియు నిరంతర ఆదాయాన్ని సాధించగలరని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఆయన లక్ష్మీదేవిపల్లి మరియు మైలవరం గ్రామాల్లో పర్యటించి, పలువురు రైతులు ఏర్పాటు చేసిన ఆధునిక వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు.

డ్రిప్ ఇరిగేషన్ ఁ బహుళ సాగు: లోతువాగు గ్రామంలో రైతు పడిగా ప్రశాంత్ ఏర్పాటు చేసిన కేంద్రంలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఆకుకూరలు, మునగ, పండ్ల తోటల సాగును కలెక్టర్ ప్రశంసించారు. ఇక్కడే చేపల పెంపకం, మేకలు మరియు బాతుల పెంపకాన్ని పరిశీలించి రైతుకు తగిన సూచనలు చేశారు.

కౌజు పిట్టల పెంపకం: మైలవరం గ్రామంలో రైతు మాడె కృష్ణవేణి కేవలం రూ. 25,000 తక్కువ పెట్టుబడితో ఏర్పాటు చేసిన కౌజు పిట్టల యూనిట్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లావ్యాప్తంగా ఇలాంటి 500 యూనిట్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

సేంద్రియసాగు

యువ రైతు కుంజా సందీప్ నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయాన్ని, జీవామృతం, పంచగవ్య తయారీని కలెక్టర్ పరిశీలించారు. రసాయన రహిత సాగు వల్ల నేల సారవంతం కావడమే కాకుండా ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఒకే చోట పంటలతో పాటు పశుపోషణ, పక్షుల పెంపకం చేపట్టడం వల్ల సాగులో నష్టభయం తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ మహిళలు, యువత స్వయం ఉపాధి పొందేలా ఈ మోడల్ యూనిట్లను జిల్లావ్యాప్తంగా విస్తరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. యువ రైతులకు అవగాహన కల్పించేందుకు క్షేత్ర పర్యటనలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య, వివిధ శాఖల అధికారులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# నూతన ఏడీఈ కార్యాలయం ప్రారంభం





**- రిబ్బన్ కట్ చేసి**
**ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రతినిధి, సత్యనారాయణ,మణుగూరు ఫిబ్రవరి 2 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండల, కేంద్రంలోని గుట్ట మల్లారం ప్రాంతంలో నూతనంగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయ భవనాన్ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన కార్యాలయ ఏర్పాటుతో మణుగూరు మండలంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు విద్యుత్ సమస్యల పరిష్కారం మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. గతంలో చిన్న సమస్యకైనా దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సరఫరా మెరుగుదలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ పిచ్చిరెడ్డి శత జయంతి ఉత్సవాలు



నాగారం ఫిబ్రవరి 02.నిజం చెపుతాం...నాగారం మండల కేంద్రానికి చెందిన కామ్రేడ్ గుంటకండ్ల పిచ్చిరెడ్డి శత జయంతి ఉత్సవాలను సోమవారం సామాజిక ఆలోచన వేదిక ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సామాజిక ఆలోచన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు దొంగరి వెంకట్రామ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప పోరాట యోధుడు అని కొనియాడారు. పేద ప్రజల కార్మికులు కర్షకులు సమస్యలపై పోరాటం చేసి విజయాలు సాధించిన యోధుడు అని అన్నారు. 1962 నుండి 1982 వరకు ఉమ్మడి సూర్యాపేట తాలూకా సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారని అన్నారు. నాగారంలో సిండికేట్ బ్యాంక్ ఎస్సీ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ మంజూరు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సామాజిక ఆలోచన వేదిక కార్యదర్శి నీలో శ్రీనివాస్ అంగన్వాడి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణ దేగల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సేవే లక్ష్యంగా మణుగూరులో ఉచిత మెగా వైద్య శిబిరం



**- ప్రారంభించిన కాంగ్రెస్**
**జిల్లా నాయకులు గురిజాల గోపి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, మణుగూరు, ఫిబ్రవరి 2 : (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మణుగూరు మండలంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా ప్రారంభమైంది. తెలంగాణ ముఖ్యమంత్రి ఆశీస్సులతో, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ఆదరణతో మరియు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మణుగూరులోని ప్రముఖ ప్రగతి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎండీ మొహిద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. మొదటి రోజే సుమారు 150 మంది నిరుపేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, సలహాలు అందించారు. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఈ శిబిరానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని, త్వరలో మరిన్ని ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ.. ఇటువంటి సేవా కార్యక్రమాలకు తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఉచిత మందుల పంపిణీ: శ్రీ పెనుగంచిప్రోలు తిరుపతమ్మ టెంపుల్ మాజీ చైర్మన్ నూతలపాటి చెన్నకేశవులు - రాణి దంపతులు శిబిరానికి విచ్చేసిన రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ, మహిళా నాయకురాళ్లు ఎండీ షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత, రెడ్డిబోయిన రేణుక, దేరంగుల సుజాత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ షరీఫ్, మాధవ రెడ్డి, చారి, యువజన నాయకులు గురిజాల సందీప్, సాయి కుమార్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురిజాల గోపి ఈ సందర్భంగా కోరారు.

# 28వ వార్డు అభివృద్ధి నా లక్ష్యం- మీ నమ్మకమే నా బలం



**- హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని**
**ప్రార్ధన జ్యోతి శ్రీనివాస్.**

కోదాడ ఫిబ్రవరి 02( నిజం చెపుతాం)మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకురాలుగా కృషి చేస్తానని ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ 28వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తోట జ్యోతి శ్రీనివాస్ అన్నారు సోమవారం గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని తెలిపారు.28 వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు కావున ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తోట ధనమూర్తి, కంబాల వీరబాబు, బండ్ల దాసు, కొమ్ము వెంకటేశ్వర్లు,, మహేష్ మామిడి పవన్, ఇటుకల నరసింహారావు, చింతల గోపి , నాగమణి ,చింతల వెంకట్, నరసింహ, చింతా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మార్చడం సిగ్గుచేటు



**పేరు ఒక్కటే మారుస్తారా ఇంకా ఏమైనా మారుస్తారా**

**పాత పేరుతోనే కొనసాగించాలి**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**

గరిడేపల్లి ఫిబ్రవరి 2 (నిజం చెపుతాం) బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో కొట్లాడి అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చినటువంటి మహాత్మా గాంధీ పేరును జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి పెట్టడం జరిగిందని, దానిని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తొలగించి కొత్తగా జీ రామ్ జీ పెట్టడం సిగ్గుచేటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం రోజు గరిడేపల్లి మండల కేంద్రం లో జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం దారుణం అని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత, గత ప్రభుత్వాలు, ప్రభుత్వ పథకాలకు జాతీయ నాయకుల పేర్లు పెట్టి గౌరవించడం జరిగిందని,ఈ ప్రభుత్వం అట్టి పేర్లన్నీ తొలగించి, బిజెపి ప్రభుత్వం తన కిష్టమైన పేర్లను పెట్టి ఆనంద పడుతోందని, పథకాలకు పేర్లను తొలగించినంత మాత్రాన వారి స్థాయి పడిపోదని, ప్రజల మనసులలో వారు చిరస్థాయిగా నిలిచిపోతారని దానిని బిజెపి ప్రభుత్వం గ్రహించాలని ఆయన అన్నారు. పార్లమెంటులో ఆనాడు వామపక్ష పార్టీలు ఎంపీలు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంపై కొట్లాడి ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని దానికి తూట్లు పరవాలనుకోవడం సహించరాని విషయమని ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని దురుద్దేశంతోటే కేంద్ర ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని ఉపాధి హామీ పథకం ఎత్తివేసిన పేరు మార్చిన ప్రజలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, ఎడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, పంగ గోవిందు, చెవ్వ ఎంకన్న, షేక్ నబి సాహెబ్, ప్రధాని సైదులు తదితరులు పాల్గొన్నారు

# కోదాడ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- రికార్డు మెజారిటీ తో 31వ వార్డు కౌన్సిలర్**
**కుసుమ బాబు ను గెలిపించాలీ-**

కోదాడ,ఫిబ్రవరి 02( నిజం చెపుతాం )కోదాడ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలనీ కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. కోదాడ మున్సిపల్ పరిధిలోని 31వ వార్డు లో మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకట్ రత్నం బాబు, స్థానిక వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ వెంకట్ రత్నం బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభించి మాట్లాడారు. జరగబోయే 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయ ఢంకా మోగించాలన్నారు. కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు.స్థానిక 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ను రికార్డు మెజార్టీ తో గెలిపించాలన్నారు.పార్టీ అభ్యర్థుల గెలుపు కు కృషి చేసే వారందరికీ తప్పక గుర్తిస్తాం అన్నారు. మంత్రి ఉత్తమ్ గాని, తాను కానీ పార్టీ గెలుపు కోసం కృషి చేసే ప్రతి నాయకుడిని, కార్యకర్త ను అన్యాయం చేయం అన్నారు.పరస్పర సహకారం సమన్వయం తో పని చేయాలనీ సూచించారు.మంత్రి ఉత్తమ్ సహకారం తో కోదాడ ను అభివృద్ధి లో అగ్ర స్థానంలో నిలుపుతా అన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చా అన్నారు.కోదాడ మున్సిపాలిటీ 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మంత్రి ఉత్తమ్ కు కానుకగా ఇవ్వాలన్నారు. ప్రత్యర్థులు ప్రలోభాలకు గానీ మోస పూరిత, అసత్య ప్రచారాలు తిప్పి కొట్టాలన్నారు. 31వ వార్డు లో పరిపాలన అనుభవం, కష్ట పడే మనస్తత్వం ఉన్న ఎర్నేని వెంకట్ రత్నం బాబు సతీమణి కుసుమ బాబు ను గెలిపించాలన్నారు. బరిలో ఉన్న అభ్యర్థులు వార్డు లోని నాయకుల ను కార్యకర్తల్ని సమన్వయం చేసుకొని ప్రతి ఓటర్ కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు.ప్రతి ఓటు విలువైనదే అన్నారు. ఎన్నికల పోటీలో నిర్లక్ష్యం వహించ వద్దన్నారు. ఎన్నికల ప్రచారం లో ప్రతిఒక్కరు దూసుక వెళ్లాలన్నారు. మాజీ సర్పంచ్ యెర్నేని వెంకట్ రత్నం బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ బాబు, పట్టణ నాయకులు, స్థానిక వార్డు నాయకులు, కార్య కర్తలు ప్రముకులు ఉన్నారు.



# జాన్ పహాడ్ మేజర్ కాలువలో నీటి వృద్ధ





## జాన్ పహాడ్ మేజర్ కు దొంగ పైపులు
## అనధికారిక పైపులకు కూడా పర్మిషన్లు
## కాంక్రీట్ పనులు చేసేటప్పుడే ఏర్పాటు చేసిన పైపులు

గరిడేపల్లి ఫిబ్రవరి 2 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం ఎల్బీనగర్ వద్ద నుండి గానుగ బండ మేజర్ నా9 వరకు గత సంవత్సరం లైనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ లైనింగ్ నిర్మాణం చేపట్టే సమయంలోనే పలుచోట్ల రైతులు కాంట్రాక్టర్ తో మాట్లాడి దొంగతనంగా పైపులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అనధికారిక పైపుల ఏర్పాటు చేసే సమయంలో అధికారులు సైతం చోద్యం చూసినారు. ఈ అనధికారిక పైపుల వలన వచ్చే వృధా నీటితో పల్లపు ప్రాంతంలోని పంట పొలాలు నీట మునిగినాయి. కాంట్రాక్టర్ల అధికారుల అశ్రద్ధ వలన వందల ఎకరాల పంట పొలాలు నీట మునిగి పోతున్నాయి. దీనికి కారణం అధికారుల లేక కాంట్రాక్టర్ చేతివాటమా తేల్చాల్సిన అధికారుల చోద్యం చూస్తున్నారు. దీనిపై పూర్తి విచారణ కోసం సమాచార హక్కు చట్టం ద్వారా వివరణ కోరగా డిప్యూటీ ఇంజనీర్ ఇచ్చిన సమాచారం మేరకు, జాన్ పహాడ్ మేజర్ 0 అనగా పత్తేపురం వద్ద నుండి నా9 వరకు అనగా గానుగబండ మేజర్ చీలేంతవరకు ఎలాంటి అనధికారిక పైపులు లేవు అని వివరణ ఇచ్చారు. వారు ఇచ్చిన సమాచారం ప్రకారం ఈ అనధికారిక పైపులు ఎక్కడ నుండి వెలిశాయి. ఇవి అనధికారిక పైపులా లేక లైనింగ్ లో జరిగిన లోపాల వల్ల ఏర్పడ్డ బొంగలా అనేది తేల్చాల్సిన అధికారులు నోరు మెదపడం లేదు. ఏది ఏమైతేనేమి ప్రభుత్వ ఖజానాకు మాత్రం చిల్లులు పడుతున్నాయి. టేలాండ్ లో ఉన్న పొలాలకు నీరు అందడం కోసం కోట్లకు కోట్లు ఖర్చుపెట్టిన కాలువ చివరిలో ఉన్న పంట పొలాలకు నీరందకపోగా నా8 ప్రాంతంలో ఉన్న ఈ దొంగ పైపుల ద్వారా వచ్చే వృధా నీటితో పంట పొలాలు మునిగి చెరువుల్లా తలపిస్తున్నాయి. దీనిపై ఇరిగేషన్ డి ఈ ని విచారణ కోరగా వాస్తవంగా అవి దొంగ పైపులు అని తేల్చడం జరిగింది. తమ సిబ్బందిని పంపించి ప్రస్తుతం తాత్కాలికంగా పైపులను మూత వేయించి నీరు నిలిపిన తర్వాత శాశ్వతంగా వాటిని మూయడం జరుగుతుందని వివరణ ఇచ్చారు. ఆర్టిఐ ద్వారా ఇచ్చిన వివరణ ప్రకారం ఆ ప్రాంతంలో లేని శాశ్వత అనధికారిక పైపులు లేనివిధంగా మార్చుతారో లేక ఉన్నటువంటి అనధికారిక పైపులను అధికారిక పైపులు గా రికార్డ్ చేస్తారో అంత అధికారుల చేతుల్లోనే ఉన్నది. కాంట్రాక్టర్ అలసత్వం, అధికారుల చోద్యం, కాల్వ మొదటిలో ఉన్న రైతుల అశ్రద్ధ వలన లోతట్టు ప్రాంతంలోని పంట పొలాలైతే నేటిపాలై మునిగిపోవడం జరిగింది.

# కలమడుగులో వైభవంగా నర నారాయణ స్వామి వార్షికోత్సవాలు.. పాల్గొన్న భూక్య జాన్సన్ నాయక్!!





జన్నారం,ఫిబ్రవరి 02,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో వెలసిన శ్రీ నర నారాయణ స్వామి 41వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన అగ్గి మల్లన్న బోనాలు,అగ్ని గుండాల కార్యక్రమం భక్తుల కోలాహలం మధ్య భక్తిశ్రద్ధలతో సాగింది.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూక్య జాన్సన్ నాయక్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.శివసత్తుల పూనకాలు,డప్పు వాయిద్యాల మధ్య భక్తులు అగ్ని గుండాలను దాటి తమ మొక్కులను చెల్లించుకున్నారు.అనంతరంగ్రామ మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలతో తరలివచ్చి అగ్గి మల్లన్న స్వామికి నైవేద్యాన్ని సమర్పించారు.41 ఏళ్లుగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తుండటంతో చుట్టుపక్కల గ్రామాల నుండి భారీగా భక్తులు తరలివచ్చారు.ఈ సందర్భంగా భూక్య జాన్సన్ నాయక్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..''గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఆ నర నారాయణ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నాను.మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇలాంటి వార్షికోత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయి'' అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు భూక్య జాన్సన్ నాయక్‌ను ఘనంగా సన్మానించి,స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్,మండల ఉపాధ్యక్షులు జంగం సంతోష్,మాజీ మండల అధ్యక్షులు సిటిమల భరత్,పట్టణ అధ్యక్షులు బాలసాని శ్రీనివాస్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తేజావత్ భరత్ నాయక్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాణావత్ రాములు నాయక్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్,సీనియర్ నాయకులు స్వదేశ్ రావు,ఇప్ప రాకేష్,ఇప్ప మహేష్,హరికృష్ణ,మండల సోషల్ మీడియా అధ్యక్షులు జునుగురు గణేష్,కలమడుగు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు,భక్తులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముజ్గి మల్లన్న రథయాత్ర లో పాల్గొన్న జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్

ఫిబ్రవరి 2( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ మండలం ముజ్గి గ్రామంలో ఘనంగా నిర్వహించనున్న ప్రసిద్ధ మల్లన్న జాతరకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నీ మల్లన్న స్వామి ఆలయ కమిటీ వారు శాలువ వేసి సన్మానించారు. అనంతరం జిల్లా రాజు కొబ్బరికాయను కొట్టి పూజలు నిర్వహించి మల్లన్నరథ యాత్రను ప్రారంబించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అక్కడున్న శివ శక్తులతో, భక్తులతో మాట్లాడారు.శతాబ్దాల చరిత్ర కలిగిన మల్లన్న జాతరకు నేను హాజరవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ , పటిష్ట బందోబస్తు నిర్వహించినందుకు సిఐ కృష్ణ ఎస్సై లింబాద్రి పోలీస్ అధికారులను అభినందించారు.



# 2వ వార్డులో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థి మోతి వెంకటమ్మ తిరుపతి విస్తృత ప్రచారం

ఆలేరు ఫిబ్రవరి 2 (నిజం చెపుతాం)ఆలేరు మున్సిపాలిటీ 2వ వార్డు నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున పోటీ చేస్తున్న మోతి వెంకటమ్మ తిరుపతి తమను గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ వార్డు ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తాగునీటి కొరత,డ్రైనేజీ వ్యవస్థ,అంతర్గత రోడ్ల పరిస్థితి,వీధి దీపాలు,పారిశుధ్య లోపాలు వంటి అనేక సమస్యలను ప్రజలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు.వార్డు ప్రజల సమస్యలపై స్పందించిన మోతి వెంకటమ్మ తిరుపతి మాట్లాడుతూ ఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని హామీ ఇచ్చారు.వార్డు అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని,ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు.అలాగే తెలంగాణ రాజ్యాధికార పార్టీ విధానాలు,లక్ష్యాలను ప్రజలకు వివరించారు.స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని,ప్రజల భాగస్వామ్యంతో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళా విభాగం సభ్యులు,నాయకులు,స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.



# ఆర్జీయూకేటీ బాసరలో ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం బి.ఎఫ్.ఎస్.ఐ. మైనర్ డిగ్రీ ప్రోగ్రామ్ ప్రారంభం

ఫిబ్రవరి 2 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ), బాసరలో ప్రస్తుత ద్వితీయ సంవత్సర బి.టెక్ విద్యార్థుల కోసం బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ మైనర్ డిగ్రీ ప్రోగ్రామ్‌ను అధికారికంగా ప్రారంభించారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే దిశగా ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన అడుగు. ఈ విద్యా సంవత్సరం మొదటి విడతలో మొత్తం 156 మంది విద్యార్థులు ఈ ప్రోగ్రామ్ కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో బి.ఎఫ్.ఎస్.ఐ. రంగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ మైనర్ డిగ్రీ ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులు తమ కోర్ సబ్జెక్టులతో పాటు ఆర్థిక, విశ్లేషణాత్మక, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ కెరీరును మెరుగుపరుచుకోవడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.యూనివర్సిటీ ఓ.ఎస్.డి.,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ ఇ. మురళీ దర్శన్ మాట్లాడుతూ, జాతీయ నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా, ఇండస్ట్రీ అవసరాలకు తగ్గట్టుగా ఇన్నోవేటివ్ అకడమిక్ కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ ప్రోగ్రామ్ రూపకల్పనలో సహకరించిన బి.ఎఫ్.ఎస్.ఐ. సంస్థను, యూనివర్సిటీ సభ్యులను ఆయన అభినందించారు.బి.ఎఫ్.ఎస్.ఐ. కన్సార్టియం నుండి విచ్చేసిన ప్రతినిధి విద్యార్థులకు ఓరియంటేషన్ ఇచ్చారు. ప్రోగ్రామ్ నిర్మాణం, నేర్చుకోబోయే అంశాలు, అసెస్మెంట్ ప్రక్రియ మరియు బి.ఎఫ్.ఎస్.ఐ. రంగంలో ఉండే ఉపాధి అవకాశాల గురించి మాధురి వివరించారు. కన్సార్టియం తరపున సునీత, శిరీష ఈ కార్యక్రమాలను సమన్వయం చేస్తున్నారు.ఆర్జీయూకేటీ బాసరలో ఈ మైనర్ డిగ్రీ ప్రోగ్రామ్‌కు కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ కె. మహేశ్ (అసోసియేట్ డీన్ ఇంజనీరింగ్) పాఠ్యప్రణాళిక, క్రెడిట్ నిర్మాణం మరియు అమలు ప్రణాళికను వివరించారు.ఈ ప్రారంభోత్సవ వేడుకలో అసోసియేట్ డీన్ (అకడమిక్స్ అండ్ ప్లానింగ్) శేఖర్ శీలం, అసోసియేట్ డీన్ (సైన్సెస్ అండ్ హ్యుమానిటీస్) డాక్టర్ ఎస్. విఠల్, డా.స్వాతి, జి.స్వప్నిల్, చరణ్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థుల్లో వృత్తిపరమైన సంసిద్ధతను మరియు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ఆర్జీయూకేటీ బాసర చేస్తున్న నిరంతర కృషికి ఈ బి.ఎఫ్.ఎస్.ఐ. మైనర్ డిగ్రీ లాంచ్ ఒక నిదర్శనం.



# మున్సిపల్ కౌంటింగ్. ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

- నిర్మల్ పాలిటెక్నిక్ కళాశాలలో కేంద్రాల పరిశీలన

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఫిబ్రవరి 2 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, పటిష్ట భద్రత మధ్య నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలకు కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడ చేపట్టిన భద్రతా చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లెక్కింపునకు అవసరమైన సిబ్బందిని ముందుగానే కేటాయించాలని, గదుల్లో సరిపడా టేబుళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక సీటింగ్ సదుపాయం కల్పించాలన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, భోజన వసతి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో లెక్కింపు ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, తహసిల్దార్ రాజు తదితరులు ఉన్నారు.

# గోదావరి పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



ఫిబ్రవరి 2 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) రానున్న గోదావరి నది పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా మండలాల వారిగా పుష్కర ఘాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాసర పుష్కర ఘాట్ వద్దకు పుష్కరాల స్నానాలు ఆచరించే భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి పుష్కర ఘాటు వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ఆయా మండలాల వారీగా రెవెన్యూ, వివిధ విభాగాల ఇంజనీరింగ్, పోలీసు, విద్యుత్, శాఖల అధికారులు లు వెంటనే పుష్కర ఘాట్ల ప్రాంతాలను సందర్శించి, అక్కడ అవసరమైన ఏర్పాట్లను పరిశీలించాలని అన్నారు. అన్ని పుష్కర ఘాట్ ల వద్ద అవసరమైన పార్కింగ్ ప్రాంతాలను గుర్తించాలని తెలిపారు. భక్తుల కొరకు దుస్తులు మార్చుకునే గదులు, త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పుష్కర ఘాటు వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు, దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కర ఘాట్ల వరకు అవసరమైన రోడ్డు సదుపాయం కల్పించాలని చెప్పారు. ఎప్పటికప్పుడు మెరుగైన పారిశుధ్యం కొనసాగించాలని వివరించారు. పుష్కర ఘాట్ల పరిసర ప్రాంతాలలో వంగిన, పాడైన విద్యుత్ స్తంభాలను మార్చాలని పేర్కొన్నారు. మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పార్కింగ్ ప్రాంతాలలో, పుష్కర ఘాట్ ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు కల్పించాలని ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులను అంచనా వేస్తూ దానికి అనుగుణంగా సంబంధించిన మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, అదనపు ఎస్పీ ఉపేంద్రా రెడ్డి, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణని సన్మానించిన ఎంపీడీఓ రాములు

ఆత్మకూర్(ఎం) ఫిబ్రవరి 2(నిజం చెపుతాం) ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయం లో నూతన సర్పంచులకు ఎంపీడీఓ రాములు నాయక్ పరిచయ అవగాహన సదస్సు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ రాములు నాయక్ మాట్లాడుతూ గ్రామలకు వచ్చే నిధులతో గ్రామ అభివృద్ధికి ఖర్చు చేయాలనీ దుర్వినియోగం చేయొద్దు అని అన్నారు అనంతరం పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ ని సన్మానం చేశారు అన్ని గ్రామాల సర్పంచులను ఒకరికొకరు పరిచయం చేయించారు.సర్పంచ్లను ఘనంగా సన్మానించిన ఎంపీడీఓ రాములు నాయక్ ఈ కార్యక్రమం లో అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు






# యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో ప్రత్యేక పూజలు



యాదగిరిగుట్ట,ఫిబ్రవరి2(నిజంచెపుతాం)యాదాద్రి అనుబంధఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు..యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడు కి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులుకుంకుమార్చనజరిపారు..ఉదయం,శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాలపూలతో,బిల్వపత్రాలతో ,ప్రత్యేకంగా అలశీకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్ఛారణ చేతప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు.స్వామి వారిని భక్తులకు దర్శింప చేశారు.

# చికాకో స్ఫూర్తి తో కార్మిక చట్టాలు సంధించుకోవాలి

**- ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మె విజయవంతం కొరకు పిలుపు.**

**- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టయ్య.**



భూపాలపల్లి జనవరి 2 (నిజం న్యూస్) చికాకు కార్మిక పోరాట స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న లేబర్ చట్టాన్ని కార్మికులు బలికాకుండా ఉండుటకు 1986 చికాకు పోరాట స్ఫూర్తితో ఈనెల 12న సార్వత్రిక సమ్మె విజయవంతం చేసి తమ హక్కులను కాపాడుకోవాలని అన్నారు తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గట్టయ్య. సోమవారం రోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని, ఆర్.బి భవన్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు గట్టయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మార్చి లేబర్ కోడ్ ను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో, లేబర్ చట్టం కార్యాచరణ ప్రారంభించడం కావడం జరిగిందని, అన్నారు. కేవలం కార్పొరేట్ వ్యక్తుల కోసం కార్మిక హక్కులను కాలరాశి లేబర్ కోడ్ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందని, ఈ చట్టంలో, ప్రధానంగా సోషల్ సెక్యూరిటీ ఆక్యుపేషనల్ సేఫ్టీ హెల్త్ అండ్ వర్కింగ్, ఇండస్ట్రియల్ రిలేషన్, నాలుగు కోడ్ చట్టాలను, ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రధానంగా 29 కార్మిక చట్టాలకు నాలుగు పేపర్ కోడ్ లో విభజించి, కార్మిక వ్యవస్థ జీవన విధానం కుటుంబం ఇతర వివరాలపై లేబర్ కోడ్, ప్రభావం పడడంతో, కార్మికులకు అనేక ఇబ్బందులు గురికాక తప్పదని అన్నారు గట్టయ్య, కార్మిక విభాగం తన రక్తాన్ని చిందించి చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని, లేబర్ కోడ్ చట్టాలకు వ్యతిరేకంగా, కార్మిక చట్టాలు అమలుకై సంఘటితంగా పోరాడి తమ హక్కులను రక్షించు రక్షించుకోవాలని పిలుపునిచ్చారు, అలాగే, లేబర్ కోడ్ రద్దుకై రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మరోవైపు ఎనిమిది గంటల పని వేతనాలు అమలు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు రెగ్యులరైజ్, ఆటో మోటార్ హమాలి రంగానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కూడా తెలంగాణ కార్మిక సంఘం అధ్యక్షుడు డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమావేశంలో, టి ఎస్ యు ఎస్ కార్మిక సంఘం నాయకులు, దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాద్ రెడ్డి, నాముల శ్రీనివాస్, రాళ్ల బండి బాబు, జయశంకర్, కె మధుకర్, ఎస్ మనోజ్, కే నర్సింగరెడ్డి, ఎస్ కే సాజిద్, ఎండి సలీం, తో పాటు కార్మిక సంఘం సభ్యులు పెద్ద మొత్తంలో కార్మికులు పాల్గొన్నారు.

# సోషల్ టాలెంట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి



మహాదేవపూర్ ,భూపాల్ పల్లి: జనవరి 2 (నిజం న్యూస్) జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సోషల్ టాలెంట్ పోటీల్లో, మహాదేవపూర్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి ఎమ్ డి రింశ రెండవ స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపిక కావడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో, నిర్వహించిన సోషల్ టాలెంట్ కార్యక్రమంలో మహాదేవపూర్ బాలికల పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి ఎండి రంశ, పాల్గొని రెండవ స్థానాన్ని కైవసం చేసుకుంది, నగదు బహుమతి తో పాటు ప్రశంస పత్రం అలాగే రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ ప్రోగ్రాం కు ఎంపిక కావడం జరిగింది. సోషల్ టాలెంట్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థికి ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అభినందించారు.

# పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ





**- పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**- సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం కల్పించాలి.**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ను సోమవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5 ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని అన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.వర్టికల్స్ వారీగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాద నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం అక్కడ విధులలో ఉన్న సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్,ఎస్సై శ్రీనివాస్,టీజీఎస్పీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్,- ఎమ్మెల్యే

నేరడిగొండ జనవరి 02 ( నిజం చెపుతాం న్యూస్, ప్రతినిధి):నేరడిగొండ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి రూ. 20 లక్షలతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే ని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అంగన్ వాడి మరియు పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎం సి సి మణుగూరు క్రికెట్ కప్ గ్రేజ్ బాల్ టోర్నమెంట్

**- సీజన్ - 3 విజేత ముజ్జు లెవెన్**

**- బహుమతి ప్రధానం చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, ఫిబ్రవరి 2 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్టేడియం నందు జనవరి 22న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా లాంఛనంగా ప్రారంభం అయిన మణుగూరు క్రికెట్ కప్ గ్రేజ్ బాల్ టోర్నమెంట్ సీజన్ –3 లో మొత్తం తొమ్మిది జట్లు పోటీ పడగా ఈరోజు ముజ్జు లెవెన్ మరియు సివిల్ లెవెన్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది..ఈ పోరు లో సివిల్ లెవెన్ జట్టు పై ముజ్జు లెవెన్ జట్టు 25 పరుగుల తేడాతో విజయం సాధించింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీరినాకీ నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తున్నది ఈ మధ్యకాలం లో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో పినపాక మండలంలో అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలు కూడా దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది రాబోయే రోజుల్లో ఈ యొక్క మైదానం పూర్తిస్థాయిలో క్రికెట్ ఆటగాళ్లకు ఉపయోగపడే విధంగా వసతులు ఏర్పాటు చేయిస్తాం అని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి , పాయం ప్రవీణ్ ,సమితి సింగారం పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు , కట్టుమల్లారం సర్పంచ్ జగిడి ప్రసాద్ , నీలకంటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కూచిపూడి బాబు , రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# మానవత్వం చాటుకున్న హుజూర్నగర్ సిఐ చరమందరాజు



హుజూర్ నగర్ ఫిబ్రవరి 1 నిజం చెపుతాం న్యూస్ అగ్నిఖిలలు చుట్టుముట్టి గూడు కాలిపోయిన ఘటనలో సర్వం కోల్పోయిన దంపతులను ఓదార్చి ఆదుకున్నారు హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజుమఠంపల్లి ఎస్సై బాబుతో కలిసి నిత్యావసర సరుకులు మరియు బియ్యం అందించి మానవత్వం చాటుకున్నారుజనవరి 30వ తారీకు మఠంపల్లి మండలం బక్క మంతుల గూడెం గ్రామానికి చెందిన షేక్ ఖాసిం ఆశ దంపతులకు చెందిన గృహం ఫైర్ యాక్సిడెంట్ జరిగి అగ్నిఖిలల్లో ఆహుతైంది దీంతో గృహంలో ఉన్న కొంత డబ్బు బంగారంతో పాటు సర్వం కాలి బూడిదయ్యాయి.ఈ విషయం పై స్పందించిన సీఐ చరమంద రాజు మఠంపల్లి ఎస్సై బాబుతో కలిసి ఈరోజు ఆ దంపతులను కలసి ఓదార్చి నిత్యవసర సరుకులతో పాటు బియ్యం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు

# సర్పంచులను సన్మానించిన ఎంపీడీఓ రాములు నాయక్



ఆత్మకూర్(ఎం) ఫిబ్రవరి 2(నిజం చెపుతాం) ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయం లో నూతన సర్పంచులకు ఎంపీడీఓ రాములు నాయక్ పరిచయ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ రాములు నాయక్ మాట్లాడుతూ గ్రామలకు వచ్చే నిధులతో గ్రామ అభివృద్ధికి కేటాయించాలని దుర్వినియోగం చేయొద్దు అని అన్నారు అనంతరం అన్ని గ్రామాల సర్పంచులను ఒకరికొకరిని పరిచయం చేయించారు.అనంతరం సర్పంచ్లను ఘనంగా సన్మానించిన ఎంపీడీఓ రాములు నాయక్.ఈ కార్యక్రమం లో అధికారులు సర్పంచులు యెర్ర సోమిరెడ్డి నాగుల సత్యనారాయణ యాదవ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఎరుకల యతీశ్వర్ చిన్నం బీరప్ప కట్టకోల శ్రీహరి నరాముల రామలింగయ్య ఇంద్రాల అంజయ్య బండ శ్రీను సోలిపురం ఎల్లారెడ్డి సరగాండ్ల చంద్రయ్య కొంగరి యాదగిరి బీసు ధనలక్ష్మి గడ్డం ముత్తమ్మ కోసన లక్ష్మమ్మ కట్టేకోల సుశీల తండ మంజుల సంఘపాక శ్రీవాణి అంబోజు ధనమ్మ సుంకరి మంజుల సుధగాని కళావతి పన్నాల వనజ దయ్యాల మాధవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి రామతీర్థం కృష్ణవేణి, హరీష్

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో అధికారిక చేరిక**



నిజం న్యూస్ రిపోర్టర్ వేములవాడ ఫిబ్రవరి 2 సోమవారం రామతీర్థం కృష్ణవేణి కృష్ణవేణి హరీష్ కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే లిఆది శ్రీనివాస్లి కృష్ణవేణి హరీష్కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ప్రజాసేవే తన ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా కృష్ణవేణి హరీష్ స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.స్థానిక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి గడప దాటేలా అమలు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. కృష్ణవేణి హరీష్ చేరికతో లిలి12వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరిందనిలి పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం





నిజం న్యూస్ రిపోర్టర్ వేములవాడ జనవరి 2 సోమవారం మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి గారు మాట్లాడుతూ రాజన్న క్షేత్రంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న పరిణామాలు కాషాయ జెండా ఎగరవేయడానికి అనుకూలంగా కనిపిస్తున్నాయి అన్నారు మోడీ గారు రాజన్న దర్శనం చేసుకున్న క్షేత్రం కావున పట్టణ ప్రజలందరూ పెద్ద ఎత్తున బిజెపి బల పరిచిన అభ్యర్థులను కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి అందరిని గెలిపించాలని కోరారు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ జిల్లా అధ్యక్షులు గోపి ప్రతాప రామకృష్ణ లింగంపల్లి శంకర్ సిరికొండ శ్రీనివాస్ బండ బండ మల్లేశం వైభవ్ బాలరాజు కృష్ణస్వామి సత్తయ్య 28 వార్డుల బిజెపి బలపరిచిన అభ్యర్థులు కార్యకర్తలు పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# అభివృద్ధే టీడీపీ ఎజెండా

విధ్వంసం సృష్టించడం కాదని, అభివృద్ధే టీడీపీ అజెండా అని అనగాని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రోజుకు 20 గంటలు రాష్ట్రం కోసం పనిచేస్తున్నారని, పోలవరం, అమరావతి నిర్మాణానికి కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించడం శుభపరిణామమని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, జగన్, ఆయన ముఠా రాక్షసుల్లా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన తోట చంద్రయ్య, అమర్ అనే బాలుడి హత్య కేసుల్లో బాధితులకు న్యాయం చేస్తామని, ప్రభుత్వపరంగా ఆ కుటుంబాలను ఆదుకున్నామని తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, దాడులు చేయడం మన పార్టీ సంస్కృతి కాదని సీఎం చంద్రబాబు స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు.

# బడ్జెట్‌లో బలహీనవర్గాలకు మొండిచేయి: నిధుల కోతపై బీసీ సాధికారిత సంఘం నిప్పులు

**53.47 లక్షల కోట్లలో సంక్షేమానికి చోటెక్కడ?: ఉపాధి హామీ నిధుల తగ్గింపుపై పాలాస నరేందర్ ఆగ్రహం**

**బడ్జెట్ అంకెల గారడీ.. బడుగు జీవులకు అన్యాయం: కేంద్ర నిర్ణయాన్ని సవరించాలని డిమాండ్**



**దశ, దిశ లేని బడ్జెట్.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీవ్ర నిరాశే మిగిలిందన్న పాలాస నరేందర్!**

నిజం న్యూస్ రిపోర్టర్ వేములవాడ ఫిబ్రవరి 2 సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ అట్టడుగు బడుగు బలహీనవర్గాల ఆశలపై నీళ్లు చల్లిందని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పాలాస నరేందర్ విమర్శించారు. మొత్తం రూ. 53.47 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ వర్గాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత పేదలకు జీవనాధారమైన ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించడం ఈ వర్గాల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యాన్ని చాటుతోందని ఆయన ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. విద్యా, ఆర్థిక స్వావలంబన కోసం ఎదురుచూస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, గురుకులాలు మరియు హాస్టళ్లకు పెద్దపీట వేస్తారని ఆశించామని, కానీ ప్రస్తుత కేటాయింపులు తీవ్ర నిరాశను మిగిల్చాయన్నారు. వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి మరియు సంక్షేమ రంగానికి నిధులు తగ్గించడం వల్ల అట్టడుగు వర్గాలు మరింత ఇబ్బందుల్లోకి నెట్టబడతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కేవలం అంకెల గారడీయే తప్ప, సామాన్యుడి అభ్యున్నతికి తోడ్పడే బడ్జెట్ కాదని ఆయన అభివర్ణించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి, బలహీనవర్గాల ప్రయోజనాల దృష్ట్యా బడ్జెట్ కేటాయింపులను వెంటనే సవరించాలని, గ్రామీణాభివృద్ధి మరియు సామాజిక సంక్షేమానికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పారా లీగల్ వాలంటీర్స్ కు శిక్షణ..






**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వి. రజిని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 02 (నిజం చెపుతాం)సోమవారం వనపర్తి జిల్లాలోని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో న్యాయవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతనంగా ఎన్నికైన పారా లీగల్ వాలంటీర్స్ కు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి రజని గారు సంస్థ యొక్క పనితీరును గురించి వివరిస్తూ సంస్థ ఏవిధంగా ప్రజలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుందో వివరించారు. సంస్థ గ్రామాలలో, పాఠశాలల్లో కళాశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో మరియు మహిళా సంఘాల కార్యాలయాలలో ఏ విధంగా న్యాయ అవగాహన సదస్సులను నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ రూపొందించిన పథకాలను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అమలు పరుస్తున్న విధానాన్ని తెలియజేశారు. సామాజిక సేవలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థతో భాగస్వాములు కావడానికి పారా లీగల్ వాలంటీర్స్ గా చేరవచ్చు అని తెలిపారు కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు పాల్గొన్నారు.

# అగ్ని ధార క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే..

**- ప్రజా సమస్యలే పత్రికల అసలైన ఆయుధం- ఎమ్మెల్యే మేఘ రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 02 (నిజం చెపుతాం)సోమవారం ఉదయం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ కాలనీలో గల తన సొంత నివాసంలో ఎమ్మెల్యే మేఘ రెడ్డి 'అగ్నిధార -- 2026' సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి, ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘ రెడ్డి మాట్లాడుతూ, అగ్నిధార పత్రిక అనతి కాలంలోనే ప్రజల విశేష ఆదరణ పొందుతూ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. పత్రికలు కేవలం ప్రకటనల కోసం కాకుండా, ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చి వాటి పరిష్కార దిశను చూపాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. ప్రజల గొంతుకగా నిలిచే పాత్రను పత్రికలు పోషించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అగ్నిధార రిపోర్టర్, నరేష్,రామ్ రెడ్డి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల గుర్తు కేటాయింపులో పొరపాట్లు జరగకుండా చూడాలి..






**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 02 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల ఉపసంహరణ మరియు గుర్తుల కేటాయింపుపై జిల్లా కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ వేసి పోటీ నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులు స్వయంగా వచ్చి ఉపసంహరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందన్నారు. అలా కాకుండా ప్రతిపాదిత వ్యక్తి లేదా ఏజెంట్ ఉపసంహరణ పత్రం సమర్పించినట్లయితే, అధికారులు తప్పనిసరిగా అభ్యర్థికి ఫోన్ చేసి నిర్ధారించుకోవడమే కాకుండా పత్రాలపై ఉన్న సంతకాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అభ్యర్థుల ఉపసంహరణకు మంగళవారం మధ్యాహ్నం 3:00 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఈ సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపసంహరణలు అంగీకరించబడవని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా పోటీ చేయబోయే అభ్యర్థులకు గుర్తు కేటాయింపు ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం 4:00 గంటలకు అభ్యర్థులతో సమావేశం నిర్వహించి, వారికి ఎన్నికల గుర్తులను కేటాయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పోలింగ్ మరియు కౌంటింగ్ కు సంబంధించి అభ్యర్థుల ఏజెంట్లందరికీ అవసరమైన గుర్తింపు కార్డులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఒక అభ్యర్థికి ఒక ఏజెంట్ కు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అందరూ తమకు కేటాయించిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి నియమ నిబంధనలు తెలుసుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న రిటర్నింగ్ ఆఫీసర్లు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారమ్-12 ని నింపి వెంటనే సమర్పించాలని సూచించారు. అర్హులైన వారు ఈ నెల 8వ తేదీన తమ పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోవచ్చన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి, టీ వో టి శ్రీనివాసులు, ఆర్వోలు, ఏఆర్వోలు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికపై వీడియో కాన్ఫరెన్స్..





**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 02 (నిజం చెపుతాం)సోమవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. పరోక్ష విధానం ద్వారా చేసే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాజ్య సభ సభ్యులు ఎక్స్ అఫిషియో హోదాలో ఏదో ఒక మున్సిపాలిటీని ఎంచుకొని ఆప్షన్ ఇచ్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సెక్షన్ 5,20 ప్రకారం ఎవరైనా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్సీలు తాము ఎన్నికైన 30 రోజుల్లోపు ఏదో ఒక మున్సిపాలిటీకి ప్రాతినిధ్యం వహించేందుకు ఆప్షన్ ఇచ్చుకొని ఉండాలని, అలా కాకుండా ఇంతవరకు ఆప్షన్ ఇవ్వని పక్షంలో నిబంధన ప్రకారం మున్సిపల్ ఎన్నికలు అయిన 30 రోజుల్లో ఆప్షన్ ను సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీనికొరకు ఫిబ్రవరి, 11 నుండి శ్రీ 14వ తేదీ లోపు నోటీస్ జారి చేసి ప్రజాప్రతినిధుల నుండి ఆప్షన్ తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులకు నిబంధనల ప్రకారం ఫిబ్రవరి, 11 నుండి శ్రీ 14వ తేదీ లోపు నోటీస్ లు జారీ చేసి ఆప్షన్ తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డిఆర్డీఒ పి.డి. ఉమాదేవి, సి.పి. ఒ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలి





**- స్థానిక శాసనసభ్యులు మేఘా రెడ్డి**
**- కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పరుశురాం**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 02 (నిజం చెపుతాం)మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వనపర్తి పట్టణంలోని 13,14, 17 వార్డులలో మార్నింగ్ వాక్ చేపట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. ఈ సందర్భంగా వార్డుల్లోకి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు, తిలకం దిద్దుతూ, మంగళ హారతులు ఇస్తూ, డప్పు వాయిద్యాల మధ్యన, పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చాక వనపర్తి పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన లాంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టి నిరుపేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు.

# ఎస్ఎస్సి 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సంఘం కమిటీ ఎన్నిక

ఆత్మకూర్(ఎం) ఫిబ్రవరి 2(నిజం చెపుతాం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్ ఎస్ఎస్సి 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మిత్రులు సమావేశమై నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దేవిరెడ్డి రాంరెడ్డి జనరల్ సెక్రటరీ లోడి రవికుమార్ కోశాధికారిగా బండారి గోవర్ధన్ వైస్ ప్రెసిడెంట్లుగా బోట్ల జ్యోతి పెద్దగాని రమేష్ మిర్యాల గణేష్ జాయింట్ సెక్రటరీలుగా లోడి శ్రీలత పంజాల పరుశురాం శ్రీనివాస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మామిడి బాగా రెడ్డి శారద ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ రాజు సరిత సుకన్య శంకర చారి ఎన్నికైనారు గౌరవ అధ్యక్షులుగా పి జలంధర్ రెడ్డి జంగా నరేందర్ యాదవ్ పాల్గొన్నారు తోటి మిత్రులందరు పాల్గొని



ఆర్థికంగా వెనుకబడిన తోటి మిత్రులకు 60,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.

# గంజాయిని అమ్మిన, పండించిన చట్ట రీత్య చర్యలు. ఎస్సై



తుర్కపల్లి, ఫిబ్రవరి 02(నిజం చెపుతాం) :గంజాయిని సేవించిన, అమ్మిన, పండించిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎస్సై తక్యుద్దీన్ అన్నారు .సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఇద్దరు వ్యక్తులు ఫోర్డ్ కారులో అక్రమంగా గంజాయి తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి గ్రామ శివారులోని సబ్ స్టేషన్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీ 29 ఎన్ 58 78 నెంబర్ గల కారును తనిఖీ చేయగా అందులో 200 గ్రాముల గంజాయి లభించిందని సదర్ గంజాయిని బీబీనగర్ మండలం కొండమడుగు వద్ద కొనుగోలు చేసి తుర్కపల్లి వైపు వెళ్తుండగా పట్టుకున్నట్లు తెలియజేశారు. నిందితులు చామల అఖిల్ రెడ్డి ,మజోజు ప్రశాంత్ లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు వారి వద్ద నుండి 200 గ్రాముల గంజాయి, ఒక ఫోర్డ్ పిస్తా కారు, రెండు మొబైల్ ఫోన్లు ,ఒక బరువు కొలిచే యంత్రము, ఒక బ్యాగు, కొన్ని కవర్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. జిల్లా ఎస్పీ అక్షాన్స్ యాదవ్ ,డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు, రూరల్ సీఐ మాదాసు శంకర్ ల పర్యవేక్షణలో ఎస్సై తక్యుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఏపీ, తెలంగాణలకు హైస్పీడ్ రైళ్లు గేమ్ ఛేంజర్..

**లంగాణ, ఏపీ, తమిళనాడు మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం అభివృద్ధి చెందుతుందన్న కేంద్రమంత్రి**

**బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే పనులకు రూ.5,454 కోట్లు కేటాయింపు**

**హైదరాబాద్ నుంచి చెన్నై, పుణే, బెంగళూరుకు మూడు హైస్పీడ్ రైళ్లు రానున్నాయని వెల్లడి**

హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగు పెడతాయని, హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో వెళ్లవచ్చని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. హైస్పీడ్ కారిడార్‌తో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే పనులకు రూ.5,454 కోట్లు కేటాయించినట్లు చెప్పారుఈ హైస్పీడ్ రైళ్లు ఉభయ తెలుగు రాష్ట్రాలకు (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) గేమ్ ఛేంజర్‌గా మారతాయని వెల్లడించారు. హైదరాబాద్ నుంచి చెన్నై, పుణే, బెంగళూరుకు 3 హైస్పీడ్ రైళ్లు రానున్నాయని, దీంతో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో వెళ్లవచ్చని అన్నారు. పుణేకు గంట 55 నిమిషాలు, చెన్నైకి 2 గంటల 55 నిమిషాల్లో చేరుకోవచ్చని అన్నారు.